# ఆల్ట్రా విజన్ ఆధ్వర్యంలో ఉచిత కంటిపరీక్షలు



వైద్యపరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

**గోరంట్ల, నవంబర్ 2 ప్రభాతవార్త**

సత్యసాయి జిల్లా పుట్టపర్తికి చెందిన ఆల్ట్రా విజన్ కంటి వైద్యశిబిరం చైర్మన్ బొగ్గు సురేష్ ఆధ్వర్యంలో కంటివైద్యపరీక్షలు వైద్యులచే గోరంట్ల మండలంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని నార్శింపల్లి పంచాయతీలోని గ్రామాలకు చెందిన నిరుపేద వృద్ధులకు పంచాయతీపరిధిలోని బూడిదగడ్డపల్లి ప్రాథమికోన్నత పాఠశాల ఆవరణలో ఉచిత కంటివైద్యశిబిరాన్ని ఏర్పాటు చేసి 200 మంది వృద్ధులకు పరీక్షలు నిర్వహించగా 40 మందికి కంటి ఆపరేషన్లు నిర్వహిస్తామని మిగిలిన 160 మందికి అక్కడే వైద్యం నిర్వహించి ప్రథమ చికిత్స చేసి మందులు పంపిణీ చేశారు. శస్త్రచికిత్సలకు ఎంపికైన వారికి పుట్టపర్తిలోని అల్ట్రా విజన్ ఆసుపత్రిలో కంటి ఆపరేషన్లు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్య క్రమంలో ఎన్ఆర్ఐ శేషాద్రిరెడ్డి తల్లి ఓబులమ్మ, సర ్పంచు లక్ష్మీదేవిగంగాధర్, గ్రామస్తులు, వైద ్యసిబ్బంది పాల్గొన్నారు.

# గోరంట్ల బాలికల పాఠశాల విద్యార్థినిలు క్రీడాపోటీలకు ఎంపిక



జిల్లా స్థాయికి ఎంపికైన విద్యార్థినిలు

**గోరంట్ల, నవంబర్ 2 ప్రభాతవార్త**

అండర్-17, అండర్-14 బాలికల విభాగాలకు సంబంధించి నియోజకవర్గం స్థాయి నుండి జిల్లా స్థాయికి క్రీడాపోటీలు గత నెల 29న గోరంట్ల పట్టణంలో బాలుర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో నిర్వహించారు. ఈ పోటీల్లో నియోజకవర్గంలోని గోరంట్ల, పెనుకొండ, రొద్దం, పరిగి, సోమందేపల్లి మండలాలకు సంబందించి పాఠశాలల బాలికలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గోరంట్ల జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల క్రీడాఉపాధ్యాయురాలు యమున మాట్లాడుతూ పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల క్రీడామైదానంలో క్రీడా పోటీలు సందడిగా ప్రారంభమయ్యాయని ఈ క్రీడాపోటీలకు నియోజకవర్గంలోని ఐదు మండలాల జట్లు నువ్వా నేనా అన్నట్లు పోటీపడ్డాయని ఈ పోటీలకు తమ పాఠశాల నుండి నలుగురు విద్యార్థినిలు జిల్లాస్థాయికి ఎంపికయ్యారని అండర్-17 డిస్క్‌త్రోలో రెండవ స్థానం, అండర్-17లో 1500 మీటర్ల పరుగుపందెంలో రెండవ స్థానంలో, అండర్-14 త్రోబాల్, షాట్‌ఫుట్‌లో తృతీయస్థానంలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయి క్రీడలకు ఎంపికయ్యారని తెలిపారు. ప్రధానోపాధ్యాయులు శోభ మాట్లాడుతూ తమ పాఠశాల నుండి నలుగురు విద్యార్థినిలు ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయికి ఎంపికైనందుకు చాలా సంతోషకరమని ఇదేవిధంగా మరింత ఎదిగి రాష్ట్రస్థాయికి ఎన్నిక కావాలని ఆశిస్తున్నామని అదేవిధంగా విద్యార్థినిల సంఖ్య ఎక్కువగా వుందని పిల్లలకు తరగతి గదులు తగినన్ని లేవని తమకు క్రీడామైదానం లేదని ప్రజాప్రతినిధులు, ప్రభుత్వం వీటిని ఏర్పాటు చేసి సహాయ సహకారాలు అందించాలని కోరారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయ సిబ ్బంది, పాఠశాల కమిటీ చైర్మన్ గిరిజమ్మ విద్యార్థినిలకు అభినందనలు తెలిపారు.

# ఎంఆర్‌పిఎస్ ఆధ్వర్యంలో పోస్టర్లు విడుదల



పోస్టర్లు విడుదల చేస్తున్న దృశ్యం

**గుత్తి, నవంబర్ 2 ప్రభాతవార్త**

మాదిగల చైతన్యసదస్సు విజయవంతం చేయాలని కోరుతూ బుధవారం ఎంఆర్‌పిఎస్ జిల్లా అధ్యక్షులు అంజన్‌కుమార్ ఆధ్వర్యంలో పోస్టర్లు విడుదల చేశారు. స్థానిక ఆర్‌అండ్‌బి అతిథి గృహంలో జరిగిన కార ్యక్రమంలో వారు మాట్లాడుతూ ఈ నెల 6న జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న సదస్సుకు మాదిగలు తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రచార కార్యదర్శి కాశీం, గుత్తి మండల కన్వీనర్ రామదాసు, రాము, లాలెప్ప, రామాంజినేయులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికలపై అవగాహన



పట్టభద్రుల ఎన్నికలపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

**బుక్కపట్నం రూరల్, నవంబర్ 02, ప్రభాతవార్త**

మండల పరిధిలోని సిద్ధరాంపురం గ్రామంలో పుట్టపర్తి నియోజకవర్గ శాసన సభ్యులు దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి ఆదేశాల మేరకు ఎమ్మెల్సీ ఎన్నికలకు ఓటరు నమోదుపై జడ్పిటిసి శ్రీలత గోవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎన్నికల ప్రక్రియ, ఓటరు నమోదు తదితర వాటి గురించి పట్టభద్రులకు వివరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి పతంజలి, సర్పంచ్ రమణయ్య, వైఎస్ఆర్‌సిపినాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉపాది కూలీల సంఖ్యను పెంచాలి

## - డ్వామా పిడి రామాంజినేయులు

**కనగానపల్లి, నవంబర్ 2 ప్రభాతవార్త :** దాదులూరు గ్రామంలో ఉపాధి పథకం కింద చేపట్టిన పనులను బుధవారం డ్వామా పిడి రామాంజినేయులు పరిశీలించారు. ఎన్ఎంఎస్ఎస్ యాప్ ద్వారా హాజరును పంపాలన్నారు. అలాగే ఉపాధి కూలీల సంఖ్యను ఎక్కువగా పెంచాలని జాబ్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికీ పనులు కల్పించాలన్నారు. టెక్నికల్ అసిస్టెంట్లు సీనియర్ మేట్‌లు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపిఓ సుధాకర్, ఈసి సాయికృష్ణ, టెక్నికల్ అసిస్టెంట్లు విజయభాస్కర్‌రెడ్డి, మాదప్ప, సోమశేఖర్, సీనియర్ మేట్ పూజారి నారాయణాస్వామి, ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

ఉపాధి పనులను పరిశీలిస్తున్న డ్వామా పిడి రామాంజి నేయులు →



# కలెక్టర్ కార్యాలయ ముట్టడికి పెద్ద ఎత్తున తరలిరండి

**శ్రీసత్యసాయిజిల్లా, నవంబర్ 02, ప్రభాతవార్త ప్రతినిధి:**

వడ్డెరలను ఎస్‌టిజాబితాలోకి చేర్చాలని డిమాండ్ చేస్తూ గురువారం శ్రీసత్యసాయి జిల్లా కేంద్రమైన పుట్టపర్తిలోని కలెక్టర్ కార్యాలయం ముట్టడి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, ఈ కార్యక్రమానికి జిల్లాలోని వడ్డెర కులబాంధవులు పెద్ద ఎత్తున తరలిరావాలని వడ్డె వెంకట్ పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక సాయి అరామంలో ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ, గురువారం ఉదయం 10 గంటలకు పుట్టపర్తి పట్టణంలోని సత్యమ్మ దేవాలయం నుండి సుమారు 5 వేల మంది వడ్డెరలతో భారీ ర్యాలీగా బయలుదేరి కలెక్టర్ కార్యాలయంనకు చేరుకోవడంజరుగు తుందన్నారు. అక్కడ జిల్లా కలెక్టర్‌కు వడ్డెరలను ఎస్‌టి జాబితాలోకి చేర్చాలని వినతిపత్రం అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీసత్యసాయి జిల్లాలోని అన్ని నియోజకవర్గాలు, మండలాలు, గ్రామాల నుండి భారీ ఎత్తున వడ్డెర సోదరులు, విద్యావంతులు, యువత, మేధావులు, అన్నిరకాల వడ్డెర ప్రజానికం తరలిరావాలని పిలుపునిచ్చారు. వడ్డెర సంఘం నాయకులు పల్లపు తిరుపతేంద్ర, కొత్తచెరువు పెద్దన్న, నాగరాజు, ఇంటూరంపల్లి వెంకట్, పెనుకొండ మహేంద్ర పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ ఉపకారవేతనాలకు దివ్యాంగ విద్యార్థులు దరఖాస్తు చేసుకోండి

**పుట్టపర్తిరూరల్, నవంబర్ 02, ప్రభాతవార్త**

శ్రీసత్యసాయి జిల్లా నందు కేంద్ర ప్రభుత్వ ఉపకార వేతనాల మంజూరు కొరకు 2022-23 విద్యా సంవత్సరానికి దివ్యాంగ విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని విభిన్న ప్రతిభావంతులు, హిజ్రాలు, మరియు వయో వృద్ధుల సంక్షేమ శాఖ జిల్లా సహాయ సంచాలకులు ఎస్.అబ్దుల్ రసూల్ ఒక ప్రకటనలో కోరారు. ఈ ఉపకార వేతనాల మంజూరు కొరకు ఆన్‌లైన్ www.scholarships.gov.in వెబ్‌సైట్ నందు ప్రీమెట్రిక్ చదువుతున్న 9,10వ తరగతి విద్యార్థులు ఈ నెల 15వ తేదిలోపు మరియు పోస్టు మెట్రిక్ చదువుతున్న ఇంటర్, డిగ్రీ, డిప్లొమా(టాప్‌క్లాస్ ఎద్యుకేషన్) మరియు ఆ పై ఉన్నత చదువులు చదువుతున్న వారు ఈ నెల 30వ తేదిలోగా దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందన్నారు. కావున విద్యార్థులు పై వెబ్ సైట్‌ను సందర్శించి తమ దరఖాస్తు చేసుకోవాలని ఆయన కోరారు.

# ఇన్‌చార్జ్ ఎంపిడిఓగా రామారావు బాధ్యతల స్వీకరణ



ఇన్-చార్జ్ ఎంపిడిఓగా బాధ్యతలు స్వీకరిస్తున్న రామారావు

**గుడిబండ, నవంబర్ 2 ప్రభాతవార్త**

మండల ఇన్‌చార్జ్ ఎంపిడిఓగా పనిచేస్తున్న నరేంద్రకుమార్ స్థానంలో రొళ్ల ఎంపిడిఓగా పనిచేస్తున్న రామారావు బాధ్యతలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండల ప్రజల సహకారంతో మండల అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు.

# బాల్య వివాహాలు అరికట్టాలి

## - సిడిపిఓ నాగమల్లేశ్వరి



మాట్లాడుతున్న సిసిడిపిఓ నాగమల్లేశ్వరి

**గుడిబండ, నవంబర్ 2 ప్రభాతవార్త**

మండలంలో బాల్య వివాహాలు జరగకుండా అరికట్టాలని సిడిపిఓ నాగమల్లేశ్వరి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మండలంలోని అసలు బాల్య వివాహాలు జరగకుండా నిరోధించాలని, ఎవరైనా బాల్య వివాహాలు చేసినా, సహకరించినా వారిపై కేసులు నమోదుచేయాలని వారికి లక్ష రూపాయలు జరిమానా రెండు ఏళ్లు జైలు శిక్ష ఉంటుందని తెలిపారు. అలాగే మండలంలోని అన్ని గ్రామాలలోనూ గ్రామస్థాయి కమిటీలను చైల్డ్‌లైన్‌తో కలసి ఏర్పాటు చేస్తామని అందుకు అధికారులు,సచివాలయ సిబ్బంది సహకరించాలన్నారు. అదే విధంగా బాల్య వివాహాలను నిరోధించాలంటే కేవలం చైల్డ్‌లైన్, ఐసిడిఎస్ సిబ్బందితో మాత్రమే సాధ్యం కాదని అన్ని శాఖలు అందరు అధికారులు సమన్వయంతో పని చేసినప్పుడే బాల్య వివాహాలని నిరోధించవచ్చని, అందుకు అన్ని శాఖల అధికారుల సహకారం కావాలని తెలిపారు. అలాగే గ్రామస్థాయిలలో అన్ని వర్గాల ప్రజలకు బాల్య వివాహాల వలన కలిగే నష్టాల గురించి క్షేత్రస్థాయిలో అవగాహన కల్పిస్తామని అందుకు మండల స్థాయి అధికారులు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు మహబూబ్ పీరా, ఎంపిడిఓ నరేంద్రకుమార్, మండల వైద్యాధికారి రమేష్, ఏపిఎం లక్ష్మీనరసింహప్ప, వ్యవసాయాధికారి తిమ్మప్ప, చైల్డ్‌లైన్ కొలబ్ కోఆర్డినేటర్ ఆదినారాయణ, సిబ్బంది ప్రవీణ్ కుమార్, సుహాసిని, మహిళా సంరక్షణ కార్యదర్శిలు, పంచాయితీ సెక్రెటరీలు, గ్రామ రెవెన్యూ అధికారులు, అంగన్‌వాడీ కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

# బళ్లారి బీజేపీ నాయకులచే భూమిపూజ

## - 20న బీజేపీ ఎస్టీ మోర్చా రాష్ట్రస్థాయి బృహత్ సమావేశం



రాష్ట్రస్థాయి బీజేపీ ఎస్టీ మోర్చా సమావేశం జరిగే స్థలంలో భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే గాలి సోమశేఖర్‌రెడ్డి తదితర బీజేపీ నాయకులు

**బళ్లారి, నవంబర్02, ప్రభాతవార్త ;**

ఈనెల 20వ తేదీన బీజేపీ ఎస్టీ మోర్చా రాష్ట్ర స్థాయి బృహత్ సమావేశం జరగనున్నది. నగరంలోని టీబీ శానిటోరియం సమీపంలోని మైదానంలో సభ జరిగేందుకు అవసరమైన ఏర్పాట్లు చురుగ్గా జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో స్థలానికి చేరుకున్న స్థానిక బీజేపీ నాయకులు, ఎమ్మెల్యే గాలి సోమశేఖర్‌రెడ్డి భూమిపూజ, గణేష్ పూజ చేశారు. రాష్ట్ర బీజేపీ ఉపాధ్యక్షుడు నందీశ్, బళ్లారి ఇన్‌చార్జిలు సచ్చిదానందమూర్తి, సిద్దేశ్‌యాదవ్, జిల్లా బీజేపీ అధ్యక్షుడు మురహరగౌడ, ఎంపీ వై.దేవేంద్రప్ప, రాష్ట్ర టెక్స్‌టైల్స్ అభివృద్ధి సంస్థ అధ్యక్షుడు జి.విరుపాక్షప్ప, సిరుగుప్ప ఎమ్మెల్యే ఎం.ఎస్.సోమలింగప్ప, కంప్లీ మాజీ ఎమ్మెల్యే టి.హెచ్.సురేష్‌బాబు, మాజీ ఎంపీ జె.శాంత, బుడా అధ్యక్షుడు మారుతిప్రసాద్, ఏపీఎంసీ అధ్యక్షుడు బసలింగప్ప, జిల్లా ప్రధాన కార్యదర్శి కె.ఎస్.అశోక్‌కుమార్, శివశంకర్‌రెడ్డి, ఎస్టీ మోర్చా జిల్లా అధ్యక్షుడు హెచ్.ఓబులేష్ తదితర వందలాది మంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# చెరువులో మునిగి నలుగురి మృతి

## - హరపనహళ్లి తాలూకా చెన్నహళ్లితండాలో జరిగిన ఘటన.... మృతులంతా ఒకే కుటుంబానికి చెందిన వారు



చెరువులో మునిగి మృతిచెందిన ఒకే కుటుంబానికి చెందిన అక్కాచెల్లెళ్లు, సోదరుడి మృతదేహాలను వెలికి తీసినప్పటి దృశ్యం

**బళ్లారి, నవంబర్02, ప్రభాతవార్త ;**

తోటి సోదరుడిని కాపాడబోయి ముగ్గురు అక్కాచెల్లెళ్లతో పాటు నలుగురు చెరువులో నీట మునిగి మృతిచెందిన హృదయవిదాకర ఘటన విజయనగరం జిల్లా హరపనహళ్లి తాలూకా చెన్నహళ్లితండాలో జరిగింది. చెరువు దగ్గరకు బట్టలు ఉతికేందుకు వెళ్లిన ఒకే కుటుంబానికి చెందిన బాలికలు తమ తమ్ముడు ప్రమాదవశాత్తు నీటిలో మునిగిపోతుండడాన్ని చూసి రక్షించే ప్రయత్నంలో వారు కూడా ప్రమాదవశాత్తు కాలుజారి నీటిలోకి మునిగిపోవడంతో బయటకు రాలేక విగతజీవలుగా మారడం స్థానికులను కంటతడి పెట్టించింది. అభివీరా నాయక్(13), అశ్విని(14), కావేరి(18), అపూర్వ(18) మృతిచెందిన ఒకే కుటుంబానికి చెందిన సభ్యులుగా ఉండడంతో వారి కుటుంబ సభ్యులు, బంధుమిత్రుల ఆర్తనాదాలతో గ్రామంలో విషాధచాయలు అలుముకున్నాయి. మొదటి అభివీరానాయక్ నీటిలో మునిగిపోతుండడాన్ని చూసి అతడిని రక్షించేందుకు ముగ్గురు యువతులు అమాంతం నీటిలోకి దిగి కాపాడబోయారు. దీంతో వారు ఒడ్డుకు చేరేందుకు యత్నించినా సాధ్యపడలేదు. తమ సోదరుడితో పాటు వారు కూడా నీటమునిగి జలసమాధి అయ్యారు. క్షణాల్లో గ్రామంలో విషయం తెలిసిన గ్రామస్తులు చెరువు వద్దకు చేరుకుని నీటమునిగిన నలుగురి కోసం ఈతగాళ్లతో గాలించారు. అయితే అప్పటికే వారు విగతజీవులుగా మారడంతో నలుగురి మృతదేహాలను ఒడ్డుకు చేర్చారు. దీంతో గ్రామంలో విషాధచాయలు అలుముకున్నాయి. మృతదేహాలపై పడి తల్లిదండ్రులు గుండెలు బాదుకుంటూ రోధిస్తున్న దృశ్యం చుట్టూ చేరిన జనం కంటతడి పెట్టడం కనిపించింది. కుటుంబ సభ్యుల ఆక్రందనతో స్థానికుల హృదయాలు కలిచివేశాయి. ఇటీవల కురిసిన వర్షాలకు గ్రామంలోని చెరువు భర్తీ అయ్యిందని, గ్రామానికి చెందిన పిల్లలు నిత్యం చెరువు వద్దకు వెళ్లి ఈత కొడుతూ ఆట్లాడుతుండడం జరుగుతున్నదని, ఈ నేపథ్యంలో వీరు కూడా చెరువు వద్దకు వెళ్లి ప్రమాదవశాత్తు ప్రాణాలు కోల్పోయినట్లు పోలీసులు తెలిపారు. హరపనహళ్లి పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు.

# రాఘవ కళామందిరంలో రాజ్యోత్సవ ఆచరణ



రాఘవ కళామందిరంలో కన్నడమాత భువనేశ్వరి చిత్రపటానికి పుష్పాంజలితో రాజ్యోత్సవ ఆచరణ జరుపుకున్న రాఘవ కళామందిరం సభ్యులు

**బళ్లారి, నవంబర్02, ప్రభాతవార్త ;**

నగరంలోని రాఘవ కళామందిరంలో రాఘవ మెమోరియల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కన్నడ రాజ్యోత్సవాన్ని అత్యంత ఘనంగా ఆచరించారు. కన్నడమాత భువనేశ్వరి చిత్రపటానికి పూజచేసి పుష్పాంజలి సమర్పించారు. రాష్ట్ర గీతాన్ని ఆలపించడం ద్వారా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సంస్థ ఉపాధ్యక్షుడు ఎన్.బసవరాజు మాట్లాడుతూ కన్నడభాష ప్రపంచంలోని అతిప్రాచీన భాషల్లో ఒకటని, క్రీ.శ. 450 నాటి హల్మిడి శాసనం, కపే ్పఅరేబట్ట శాసనం కన్నడిగుల గుణగణాలను పొందుపరిచినట్లు వివరించారు. క్రీ.శ. 850లో రచించిన కవిరాజమార్గం గ్రంథంలోనూ కన్నడప్రజల సంస్కృతి సంప్రదాయాలను వివరించారని ఆదికవి పంపా, రన్న, పొన్న, జన్న తదితర కవులు రచించిన కావ్యాలు, శరణులు రచించిన వచనాలు, కన్నడ సాహిత్యం,పురంధరదాసు పదాలు, దాససాహిత్యం, జానపద సాహిత్యం కర్ణాటక రాష్ట్రంలో కన్నడభాషను పటిష్టవంతం చేశాయని పేర్కొన్నారు. శిల్పకళలో భారతదేశం శిల్పకళకు పుట్టినిల్లుగా కర్ణాటకలోని బాదామీ ఉన్నదన్నారు. ప్రతి సంవత్సరం నవంబర్ 1న కన్నడ రాజ్యోత్సవం జరుపుకుంటూ కన్నడ ప్రజల సమైక్యత, సంస్కృతి సంప్రదాయాలను కాపాడుకుంటూ వస్తున్నట్లు చెప్పారు. ఈ సందర్భంలో సంస్థ గౌరవాధ్యక్షుడు కె.చెన్నప్ప, ఉపాధ్యక్షుడు కె.రామాంజనేయులు, రమేష్‌గౌడ పాటిల్, టి.జి.విఠల్, ఎన్.ప్రకాష్, కె.క్రిష్ణ, జి.ఆర్.వెంకటేశులు, ఎం.రామాంజనేయులు, పి.ఎల్. గాదిలింగన్నగౌడ, ఎం.మోహన్‌రెడ్డి, అమరేంద్రనాథ్, పాలడుగు శ్రీనివాస్, జి.ప్రభాకర్, ఆర్.దేవన్న, బి.ఎం.బసవరాజ్, రమణప్పభజంత్రీ, శివేశ్వర గౌడ, కల్లుకంభ పాల్గొన్నారు.

# కొనసాగుతున్న తుంగభద్ర అక్విడక్ట్ పనులు

## - స్థలంలోనే మకాం వేసిన రూరల్ ఎమ్మెల్యే బి.నాగేంద్ర



తుంగభద్ర ఎల్లెల్సీ అక్విడక్ట్ పనుల వద్ద బస చేసిన రూరల్ ఎమ్మెల్యే బి.నాగేంద్ర

**బళ్లారి, నవంబర్02, ప్రభాతవార్త ;**

తాలూకాలోని బి.డి.హళ్లి వద్ద వేదావతి నదిపై తుంగభద్ర ఎల్లెల్సీ అక్విడక్ట్ పిల్లర్‌ల నిర్మాణ పనులు చురుగ్గా జరుగుతున్నాయి. రూరల్ ఎమ్మెల్యే బి.నాగేంద్ర మంగళవారం రాత్రి నుంచే స్థలానికి చేరుకుని జరుగుతున్న పనులను పరిశీలించారు. రాత్రంతా తన అనుచరులతో జరుగుతున్న పనులను తిలకిస్తూ జాగరణ చేశారు. మరోవైపు జిల్లా ఇన్‌చార్జి మంత్రి బి.శ్రీరాములు కూడా హగరి నది ఇసుకతిన్నెలపై రాత్రి బస చేయడం విధితమే. కొద్ది రోజులుగా జరుగుతున్న పనులను రెండు, మూడుసార్లు భేటీ చేసి పరిశీలించిన ఎమ్మెల్యే నాగేంద్ర పనులు వేగవంతంగా పూర్తి అయ్యేలా అధికారుల్ని అప్రమత్తం చేస్తూ అక్విడక్ట్ స్థలానికి చేరుకుని మంగళవారం రాత్రి నుంచి మకాం వేసి పర్యవేక్షిస్తున్నారు. నాలుగు రోజుల క్రితం ఆంధ్రప్రదేశ్ కార్మిక శాఖ మంత్రి, ఆలూరు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, సదరు ప్రాంతాన్ని సందర్శించి పరిశీలన జరిపినట్లు తుంగభద్ర బోర్డు అధికారులపై ఒత్తిడి తెచ్చి ఎల్లెల్సీ అక్విడక్ట్ నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించినట్లు తెలిసింది. పనులు పూర్తి అయ్యేంతవరకు తాను ఇక్కడే ఉండి పర్యవేక్షణ జరుపుతానని ఎమ్మెల్యే నాగేంద్ర పేర్కొన్నారు. ఈ సందర్భంలో సోదరుడు వెంకటేష్‌ప్రసాద్, కాంగ్రెస్ యువ నాయకుడు మురళీకృష్ణ, బెణకల్ బసవరాజగౌడ, నాగరాజ్, బీఆర్‌ఎల్ శీన, యాల్పి దివాకర్‌గౌడ తదితరులు పాల్గొన్నారు.

# భార్యా భర్తల గొడవతో భర్త ఆత్మహత్య



ఉరివేసుకొని మృతి చెందిన రాఘవేంద్ర దృశ్యం

**పుట్టపర్తిటౌన్, నవంబర్ 02, ప్రభాతవార్త**

భార్య భర్తల మధ్య గొడవల కారణంగా మనస్థాపం చెందిన భర్త రాఘవేంద్ర(42) ఆత్మహత్య చేసుకున్న సంఘటన పుట్టపర్తిలో చోటు చేసుకుంది. బుధవారం పోలీసులు, బంధువులు తెలిపిన వివరాల మేరకు పట్టణంలోని వెల్డింగ్ షాపు నడుపుకుంటున్న రాఘవేంద్రకు ఆయన భార్య కృష్ణవేణిలకు మధ్య మంగళవారం రాత్రి గొడవ జరిగింది. ఇటీవల మద్యానికి బానిసైన అతను సక్రమంగా దుకాణానికి కూడా రాలేదన్న నేపథ్యంలో ఈ గొడవ రిగిందని, భార్య అలిగి తన ముగ్గురు పిల్లలతో కలసి పట్టణంలోనే తెలిసిన వారింటికి వెళ్ళి రాత్రి అక్కడే ఉంది. దీంతో మనస్థాపానికి గురైన ఆమె భర్త ఇంటిలో ఫ్యాన్‌కు ఉరివేసుకొని మృతి చెందాడు. ఉదయం ఇంటికి వచ్చిన భార్యకు భర్త శవమై కనిపించాడు. మృతుని తల్లి చెన్నమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ బాలసుబ్రమణ్యం రెడ్డి తెలిపారు.

# సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాన్ని పర్యవేక్షించిన ఎంపిపి



సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం నందు అధికారులతో మాట్లాడుతున్న ప్రజా ప్రతినిధులు, నాయకులు

**బుక్కపట్నం, నవంబర్ 02, ప్రభాతవార్త**

పుట్టపర్తి శాసన సభ్యులు దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి ఆదేశాల మేరకు బుధవారం బుక్కపట్నం మండల ఎంపిపి శ్రీధర్ రెడ్డి, జడ్పిటిసి శ్రీలతగోవర్ధన్ రెడ్డిలు ఇటీవల మరమ్మత్తులు పూర్తీ అయిన సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కార్యాలయం చుట్టూ పరిసరాలను పరిశీలించి ఉపాధిహామీ పథకం ద్వారా శుభ్రం చేయించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి పతంజలి, ఈశ్వరయ్య, కృష్ణారెడ్డి, వైఎస్ఆర్‌సిపి నాయకులు నారాయణ స్వామి, అమర్‌నాథ్ రెడ్డి తదితర వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వివాహ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి

**గుడిబండ, నవంబర్ 2 ప్రభాతవార్త**

మండల పరిధిలోని హిరేతుర్పి గ్రామానికి చెందిన తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకుడు కరియప్ప కుమారుని వివాహం రొళ్ల మండల కేంద్రంలోని లక్ష్మిప్యాలెస్ కళ్యాణ మండపంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి, తెలుగు దేశం పార్టీ రా ష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్‌మూర్తి పాల్గొని వధువరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో అగళి జడ్పిటిసి ఉమేష్, మాజీ ఎంపిపిలు సన్నిరప్ప, ఎస్‌హెచ్.రాయుడు, తేదేపా మండల అధ్యక్షులు మద్దనకుంటప్ప, కుమారస్వామి తదితర తెలుగు దేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



నూతన వధువరులతో గుండుమల తిప్పేస్వామి

# అభివృద్ధి పనులకు నిధుల మంజూరుకు ముఖ్యమంత్రి అంగీకారం..!

**-విలేఖరుల సమావేశంలో ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి**


విలేఖరుల సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి

**ఉరవకొండ, నవంబర్ 2 ప్రభాతవార్త :** నియోజకవర్గంలో వివిధ అభివృద్ధి పనులు చేపట్టడానికిగాను ప్రత్యేక నిధులు మంజూరు కానున్నాయని ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి తెలిపారు. గడిచిన 10 రోజుల్లో రెండుసార్లు రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి తోపాటు సీయంఓ అధికారులను కలసి పలు సమస్యలను వారికి వివరించి నిధుల కోసం విన్నవించగా అంగీకారం లభించిందన్నారు. పట్టణంలోని వైసీపీ నియోజకవర్గ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వై.విశ్వేశ్వరరెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో అటవీ భూములు సాగు చేస్తున్న 700 నుంచి 800 మంది గిరిజనులకు ఆర్ఓఆర్ పాసు పుస్తకాలు ఇవ్వాలని కోరగా ఈ విషయమై తగిన చర్యలు తీసుకోవాలని సీయంఓ నుండి జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్‌కు సూచనలు వెళ్లాయన్నారు. హంద్రీనీవా 33, 34, 36 ప్యాకేజీల్లో గత 10 సంవత్సరాలుగా పెండింగ్‌లోవున్న భూసేకరణ పూర్తి చేయడానికి 5 కోట్ల రూపాయలు ఇవ్వడానికి సీయం అంగీకరించారన్నారు. భూసేకరణ పూర్తి అయితే 45వేల ఎకరాలు సాగులోకి వస్తాయన్నారు. గత టీడీపీ ప్రభుత్వం రైతులను మోసం చేసి భూములను తీసుకొని పరిహారం ఇవ్వలేదని లత్తవరం, చోళసముద్రంలో చెరువులకు నీటి మళ్లింపునకు కాలువలు తవ్వి పూడ్చి వేసిందన్నారు. హావళిగి గ్రామంలో సమ్మర్ స్టోరేజీ ట్యాంకు నిర్మాణానికి 6 నుంచి 7 కోట్ల రూపాయలు నిధులు మంజూరు అవుతాయని, పీఏబీఆర్ లింక్ ఛానల్ అవశాన దశలో ఉందని ఆధునీకీకరించాలని కోరగా సీయం ఆమోదం తెలిపారన్నారు. కణేకల్లు రోడ్డు నుండి పట్టణం గుండా కొనకొండ్ల నూతన రోడ్డుకు 2 కోట్ల రూపాయలు, బెలుగుప్ప, విడపనకల్లు మండలాల్లో 4 రోడ్లకు 13 కోట్ల రూపాయలు మంజూరుకు సీయం జగన్ ఆమోదించారని వై.విశ్వేశ్వరరెడ్డి తెలిపారు. బెలుగుప్ప చెరువుకు నీటిని ఇవ్వడానికి, ఉరవకొండ పట్టణంలో తాగునీటి సమస్య పరిష్కారానికి 10 కోట్ల రూపాయలు మంజూరుకు, రాకెట్ల-ఆమిద్యాల లిఫ్టు, రాగులపాడువద్ద పెండింగ్ భూసేకరణ చేసి రైతులకు ఎకరాకు 12 లక్షల రూపాయలు పరిహారం ఇవ్వాలని కోరగా అంగీకారం లభించిందన్నారు. బెలుగుప్ప, శ్రీరంగాపురం, బ్రాహ్మణపల్లి, గంగవరం, కోనాపురం, కాలువపల్లి చెరువులకు నీరివ్వాలని కోరగా 10 కోట్ల రూపాయలు మంజూరు సూత్రప్రాయ అంగీకారం లభించిందన్నారు. నియోజకవర్గంలో పెండింగ్‌లోవున్న ఇన్‌పుట్ సబ్సిడీ, ఇన్సూరెన్స్ త్వరలోనే విడుదలవుతుందన్న ఆయన కోర్టులో ఇంటి పట్టాల సమస్య పరిష్కారం కాకపోయినప్పటికీ ప్రస్తుతమున్న భూముల్లో 1000 మందికి పట్టాలిచ్చే అవకాశం ఉందని ఆ విషయాన్ని పరిశీలించి త్వరలోనే తగిన చర్యలు తీసుకుంటామని వై.విశ్వేశ్వరరెడ్డి వివరించారు.

# కార్మికులకు వెంటనే జీతాలు చెల్లించాలి

**-సిఐటియూ జిల్లా కార్యదర్శి రమేష్**


ఎంపిపికు వినతి పత్రం ఇస్తున్న రమేష్

**రొద్దం, నవంబర్ 2 ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని గ్రామ సచివాలయంలో పని చేస్తున్న స్వచ్ఛ భారత్ కార్మికులకు గత 10 నెలల నుండి జీతాలు చెల్లించకపోవడంతో కుటుంబ పోషణ భారమై భార్య పిల్లలను వస్తులు ఉండే దుస్థితి నెలకొందని కనీస సౌకర్యాలు యూనిఫామ్ , సబ్బులు, చెప్పులు, గ్లౌజులు నూనె, మాసు క్లు తదితర మౌళిక సదుపాయాలు కల్పించడంతో అధికారులు తీవ్ర విఫలం అయ్యారని సిఐటియూ జిల్లా కార్యదర్శి రమేష్ ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కార్మికుల జీతాలు చెల్లించాలని గ్రామ పంచాయతీ కార్యదర్శులకు, ఎంపిపి లకు వినతి పత్రం అందజేశారు. కార్మికులకు జీతాలు చెల్లించకపోతే ఆందోళనలు ధర్నాలు చేస్తామని అధికారులకు హెచ్చరించారు. ఇందుకు అధికారులు స్పందించి నాలుగు రోజుల్లో జీతాలు చెల్లిస్తామని హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియూ జిల్లా కార్యదర్శి రమేష్, స్వచ్ఛభారత్ కార్మికులు రవి, గంగన్న, రామాంజినేయులు తిప్పన్నా తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా స్థాయి క్రీడా పోటీలకు ఎంపికైన కెజిబివి పాఠశాల విద్యార్థినులు


జిల్లా స్థాయి క్రీడలకు ఎంపికైన విద్యార్థునుల దృశ్యం

**అమరాపురం, అక్టోబర్ 2 ప్రభాతవార్త :** మండల పరిధిలోని కెజిబివి పాఠశాలలో విద్యార్థులు జిల్లా స్థాయి క్రీడలకు ఎంపికైనట్లు కేజిబివి పాఠశాల ప్రత్యేక అధికారి లతశ్రీ, వ్యాయామ ఉపాధ్యాయురాలు సబీహా తెలిపారు. మడకశిర ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో నిర్వహించిన ఎస్‌జిఎఫ్ నియోజకవర్గ స్థాయి క్రీడా పోటీల్లో కేజిబివి విద్యార్థునులు సత్తా చాటి జిల్లా స్థాయిలో జరుగు క్రీడా పోటీలకు ఎంపికైయ్యారు. ఇందులో కబ్డాడీలో మానసా, ఐశ్వర్య, ఇందు, చైత్ర, ఖోఖో రోజా, టెన్నికాయిట్స్ లో గఘనా మహాలక్ష్మీ, ఇందు, యోగా లో యశశ్వని, అంజలి, శ్రావణి, లావణ్య, ఐశ్వర్య, 200 మీటర్లలో స్పందన 600 మీటర్లఓ ఐశ్వర్య, 800 మీటర్లలో రోజా, స్టాఫ్‌పుట్‌లో చైత్ర, జావలింగ్ త్రోలో ఐశ్వర్య, లాంగ్ జంప్‌లో రోజాలు, నియోకవర్గ స్థాయిలో క్రీడా పోటీల్లో విజయం సాధించి జిల్లా స్థాయిలో ఎంపికైయ్యారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయ బృందంతోపాటు ఎస్ఓ వ్యాయమ ఉపాధ్యాయురాలు విద్యార్థునులను అభినందించి జిల్లా స్థాయిలో కూడా మంచి ప్రతిభ కనబర్చాలని విద్యార్థినులకు సూచించారు.

# క్లాష్ రూం బేస్డ్ అసైన్‌మెంటు పరీక్షలను పరిశీలన


పరీక్షలను పరిశీలిస్తున్న దృశ్యం

**అమరాపురం, అక్టోబర్ 2 ప్రభాతవార్త :** మండలంలో నేటి నుండి ప్రారంభమైన క్లాస్ రూం బెసెడ్ అసైన్‌మెంటు -1 పరీక్షలను ఎంపిపి ఈరన్న, వైస్ ఎంపిపి కృష్ణమూర్తిలు బుధవారం పరిశీలించారు. మండల పరిధిలో కె. శివరం ప్రాథమిక పాఠశాల యందు వారు సందర్శించి ప్రభుత్వం 2022-23 సంవత్సరానికి గాను నూతన విధానంతో ఓయంఆర్ సీట్ల ద్వారా పరీక్ష విధి విధానాలను పరిశీలించి ఉపాధ్యాయులతో వివరాలు తెలుసుకోవడం జరిగింది.

# ఉన్నత పాఠశాల విద్యార్థులు జిల్లా స్థాయికి 24 మందిఎంపిక

**అగళి, నవంబర్ 2 ప్రభాతవార్త :** గత నెల 27, 28 తేదీలలో జరిగిన క్రీడా పోటీల్లో అగళి ఉన్నత పాఠశాల నుంచి జిల్లాస్థాయి పోటీలకు 24 మంది ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు గురు సిద్ధమూర్తి పిడి సంజీవ రాయుడు తెలిపారు. జిల్లా స్థాయికి ఎంపికైన విద్యార్థులను, ఉపాధ్యాయుల బృందం అభినందించింది. అదే విధంగా జిల్లా స్థాయిలో బాగా రాణించి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికకావాలని ఉపాధ్యాయులు ఆకాంక్షించారు.

జిల్లా స్తాయికి ఎంపికైన విద్యార్థులు వీరే..



# వైద్యం కోసం ఆర్థిక సహాయం


బాధితురాలికి నగదు అందజేస్తున్న జనసేన నాయకులు

**పెనుకొండ, నవంబర్ 2 ప్రభాతవార్త :** వైద్యం కోసం జనసేన పార్టీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి రాష్ట్ర చిరంజీవి యువత అధ్యక్షులు భవానీ రవికుమార్ ఆర్థిక సాయం అందించారు. పెనుకొండ పట్టణంలోని తోటగిరికి చెందిన జనసైనికుడు శివ భార్య లావణ్య గ్యాస్ట్రో క్యాన్సర్‌తో బాధపడుతోంది. ఈ విషయం తెలుసుకున్న భవాని రవికుమార్ తక్షణం స్పందించి రూ.10వేలు నగదును పట్టణ అధ్యక్షులు లోకేష్ ద్వారా బాధితురాలికి బుధవారం అందించారు. ఈ కార్యక్రమంలో వీర మహిళలు శ్రీదేవి, భాగ్యలక్ష్మి, జనసైనికులు రమేష్ శ్రీనివాసులు, ఆకుల రమేష్, శ్రీకాంత్, చిరంజీవి యువత, జనసేన కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ ప్రమాదాలు నివారించడంలో యంత్రాంగం విఫలం

**- మరణించిన కూలీల కుటుంబాలకు రూ.25 లక్షల చొప్పున పరిహారం ఇవ్వాలి - సీపీఎం ఉరవకొండ మండల నాయకులు ఎన్.మధుసూదన్, ఎ.రంగారెడ్డి**

**ఉరవకొండ, నవంబర్ 2 ప్రభాతవార్త :** విద్యుత్ ప్రమాదాలను నివారించడంలో అధికార యంత్రాంగం పూర్తిగా విఫలమవుతున్నారని అందుకే అమాయకులు ప్రాణాలు కోల్పోవాల్సి వస్తోందని సీపీఎం మండల కార్యదర్శి ఎన్.మధుసూదన్, జిల్లా కమిటీ సభ్యులు ఎ.రంగారెడ్డి వాపోయారు. వారు విలేఖరులతో మాట్లాడుతూ బొమ్మనహాల్ మండలం దర్గా హొన్నూరువద్ద బుధవారం ట్రాక్టర్‌లో వెళుతున్న కూలీలపై హై టెక్షన్ విద్యుత్ తీగలు తెగిపడి నలుగురు అక్కడికక్కడే మృతి చెందడం తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందన్నారు. మరో ముగ్గురు తీగ్రంగా గాయపడిన బళ్లారి ఆసుపత్రిలో చికిత్స పొందుతుండటం తీవ్రంగా కలిచివేస్తోందన్నారు. గతంలో ముదిగుబ్బ మండలంలోకూడా ఇలాంటి ఘటనే జరిగిందని అది మరవకముందే ఇప్పుడు జరిగిన దర్గాహొన్నూరు ఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకొంటూ భవిశత్తులో ఇలాంటివి జరుగకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలనికోరారు. ప్రమాదంలోమరణించిన కూలీలకుటుంబాలు ఒక్కొక్కరికి 25 లక్షల రూపాయలు పరిహారం అందించాలని వారు డిమాండ్ చేశారు.

# వ్యవసాయ కార్మిక సంఘం 7వ జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

**-కరపత్రాల విడుదలలో సంఘం నాయకుల పిలుపు**


కరపత్రాలు విడుదల చేస్తున్న నాయకులు

**ఉరవకొండ, నవంబర్ 2 ప్రభాతవార్త :** ఈనెల 21, 22 తేదీల్లో వజ్రకరూరు మండలంలో జరిగే ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం 7వ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని సంఘం జిల్లా కార్యదర్శి క్రిష్ణమూర్తి, కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు రంగారెడ్డి, సీపీఎం పార్టీ మండల కార్యదర్శి మధుసూదన్ పిలుపునిచ్చారు. బుధవారం పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయం ముందుగల జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహం ముందు వారు మహాసభల కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహాసభల్లో జిల్లాలో ఉండే వ్యవసాయ కార్మికులు, ఉపాధి కూలీలు, సన్న, చిన్నకారు రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు, వాటి పరిష్కారం కోసం చేపట్టే ప్రజా ఉద్యమాలపై చర్చించడం జరుగుతుందన్నారు. మహాసభలకు వ్యవసాయరంగ నిపుణులు, సామాజిక ఉద్యమకారులు, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు దాడాల సుబ్బారావు హాజరవుతారని వివరించారు.

# గ్రాట్యూటీ, జీతాలు విషయం తేల్చేవరకు సమ్మె ఆగదు

**-సత్యసాయి మంచినీటి సరఫరా కార్మికుల సమ్మెలో సీఐటీయు రాష్ట్ర నాయకులు జి.ఓబులు**


6వ రోజు కొనసాగుతున్న కార్మికులు సమ్మె

**ఉరవకొండ, నవంబర్ 2 ప్రభాతవార్త :** కార్మికుల గ్రాట్యూటీ, 4 నెలల జీతాలు విషయం తేల్చే వరకు సమ్మె విరమించే ప్రసక్తే లేదని సీఐటీయు రాష్ట్ర నాయకులు జి.ఓబులు స్పష్టం చేశారు. వివిధ డిమాండ్ల సాధనకై కూడేరు మండలం కొర్రకోడు గ్రామంలోని పీఏబీఆర్ శ్రీ సత్యసాయి మంచి నీటి సరఫరా కార్యాలయం ముందు కార్మికులు చేపట్టిన సమ్మె 6వ రోజు బుధవారం కొనసాగగా ఆయన సమ్మె శిబిరాన్ని సందర్శించి మాట్లాడారు. ఉదయం సమ్మె శిబిరాన్ని సందర్శించిన డీఈఈ రామారావుతో నాయకులు జరిపిన చర్చలు సఫలీకృతం కాలేదు. ఈ సందర్భంగా జి.ఓబులు మాట్లాడుతూ పోలీసుల నిర్బంధాలకు జంకే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. జీతాలు, గ్రాట్యూటీ ఇవ్వాలని కలెక్టర్‌ను కలిసి విన్నవించిన తరువాతే సమ్మెలోకి రావడం జరిగిందని పేర్కొన్నారు. డిమాంట్ల సాధనకై మొదటి సారి 18 రోజులు సమ్మె ఆతరువాత 20 రోజులు రిలే దీక్షలు, ఫిబ్రవరిలో 12 రోజులు, మార్చిలో 8 రోజులు సమ్మె చేశామని వివరించారు. ఎల్‌అండ్‌టీ ఇవ్వవలసిన గ్రాట్యుటీ లీవ్ ఎన్‌క్యాష్‌మెంట్ తక్షణమే చెల్లించాలన్నారు. బోర్డు వారు గుర్తింపు (ఐడి) ఇయస్ఐ వెంటనే చెల్లించాలని, అవకతవకలు ఉన్న పీఎఫ్, ఇయస్ఐ వెంటనే సరిచేయాలని కోరారు. 2021 జూలై 6 నుంచి బోర్డు ఇవ్వాల్సిన బోనస్ లీవ్ ఎన్‌క్యాష్‌మెంట్ ఇవ్వాలని, 3నెలల బకాయిపడ్డ వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. కనీస వేతనం 26వేల రూపాయలు వెంటనే ఇవ్వాలని, పదవీ విరమణ పొందిన, కార్మికులు మరణించినవారి కుటుంబలకు, రాజీనామా చేసిన కుటుంబాలకు గ్రాట్యుటీ వెంటనే చెల్లించాలని, కాంట్రాక్టు విధానం రద్దుచేసి ఉమ్మడి జిల్లాలో ఉన్న 572 మంది కార్మికులను శాశ్వత ఉద్యోగులుగా గుర్తించాలని తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కరించేంతవరకు పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు.

# పట్టభద్రుల ఓట్ల నమోదుపై దృష్టి కేంద్రీకరించండి

**-పార్టీ ముఖ్య నాయకులకు పిలుపునిచ్చిన మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి**

**ఉరవకొండ, నవంబర్ 2 ప్రభాతవార్త :** నియోజకవర్గంలో పట్టభద్రుల ఓట్ల నమోదుపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి ఈనెల 7వ తేదీలోపు ప్రక్రియను పూర్తి చేయాలని ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి పిలుపునిచ్చారు. పట్టణంలోని వైసీపీ కార్యాలయంలో బుధవారం వైసీపీ పార్టీ ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులతో ఆయన ప్రత్యేకంగా సమావేశమై పలు సూచనలు చేశారు. పశ్చిమ రాయలసీమ పట్టభద్రల ఎమ్మెల్సీ స్థానానికి పార్టీ అభ్యర్థిగా బరిలో నిలుస్తున్న వెన్నపూస రవీంద్రారెడ్డి గెలుపునకు అందరూ కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో నియోజకవర్గంలోని ఐదు మండలాల్లోని పార్టీ ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు హాజరయ్యారు.


పార్టీ శ్రేణులతో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి

# పీఏబీఆర్‌కు మళ్లీ కాస్త పెరిగిన వరద..!

**-రెండు స్పిల్‌వే గేట్ల నుండి 1675 క్యూసెక్కుల నీరు విడుదల**


పీఏబీఆర్ రెండు స్పిల్‌వే గేటు నుండి నీరు దిగువకు విడుదలవుతున్న దృశ్యం

**ఉరవకొండ, నవంబర్ 2 ప్రభాతవార్త :** పెన్నహోబిళం బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ (పీఏబీఆర్)కు ఎగువ నుండి వరద మళ్లీ కాస్త పెరిగింది. పేరూరు డ్యాం నుండి పీఏబీఆర్‌కు 2వేల క్యూసెక్కుల నీరు వస్తుండగా రెండు స్పిల్‌వే గేట్ల ద్వారా దిగువన నదిలోకి 1,675 క్యూసెక్కుల నీటిని విడుదల చేయడం జరుగుతోందని డ్యాం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె.శ్రీనివాసులు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి.సి.గుర్రయ్య, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు బి.లక్ష్మిదేవి, హెచ్.గంగమ్మ, కె.ఫాతీమ తెలిపారు. ప్రస్తుతం డ్యాంలో 5.386 టీఎంసీల నీరు నిలువ ఉండగా డ్యాం నుండి మొత్తం 3,140 క్యూసెక్కుల అవుట్ ఫ్లో ఉండగా అందులో రెండు స్పిల్‌వే గేట్ల ద్వారా 1,675 క్యూసెక్కులు, విద్యుత్ ఉత్పత్తి అనంతరం 800 క్యూసెక్కులు, తాగునీటికి 55 క్యూసెక్కులు, కుడి కాలువ ద్వారా 595 క్యూసెక్కుల నీరు వెళుతోందని వారు వివరించారు.

# మిరప పంటను పరిశీలించిన కమీషనరేట్ ప్రత్యేక అధికారి

**-ఈ-క్రాప్ బుకింగ్ పారదర్శకంగా జరిగిందో లేదో క్షేత్ర పరిశీలనలో ఆరా**


మిరప పంటను పరిశీలించి రైతులతో మాట్లాడుతున్న స్పెషల్ ఆఫీసర్ రత్నాచారి

**ఉరవకొండ, నవంబర్ 2 ప్రభాతవార్త :** డివిజన్‌లోని ఉరవకొండ, వజ్రకరూరు మండలాల్లో బుధవారం వ్యవసాయ కమీషనరేట్ ప్రత్యేక అధికారి రత్నాచారి బృందం రెండోరోజు పర్యటించింది. గత ఏడాదితో పోల్చితే ఈ ఏడాది ఉరవకొండ ప్రాంతంలో మిరప సాగు విస్తీర్ణం గణనీయంగా పెరిగిన నేపధ్యంలో ఈ-క్రాప్ బుకింగ్ పకడ్బందీగా, పారదర్శకంగా జరిగిందో లేదో తెలుసుకోవడంలో భాగంగా వజ్రకరూరు మండలంలోని కొనకొండ్ల, గడేహోతూరు, గ్రామాల్లో మిరప పంటను పరిశీలించి ఉరవకొండ మండలంలోని చిన్నముష్టూరు, మోపిడి గ్రామాల్లోని రైతు భరోసా కేంద్రాలను సందర్శించి రెవిన్యూ, ఆర్‌బీకే సిబ్బంది సమక్షంలో రైతులతో ఈ-క్రాప్ పంట వివరాలను సమీక్షించారు. ఆర్‌బీకేల్లో సామాజిక తనిఖీ సరిగా జరుగుతోందా లేదా అంటూ రైతులతో ఆరా తీశారు. ఈక్రమంలోనే ఆర్‌బీకేల్లో ప్రదర్శించిన పంటల జాబితాను పరిశీలించిన ప్రత్యేక అధికారి కియోస్క్ ద్వారా అందజేస్తున్న ఎరువులు, విత్తనాల గూర్చి అడిగి తెలుసుకొని మిరప పంటను పరిశీలించారు. 2022-23 సంవత్సరంలో ఉరవకొండ డివిజన్‌లో 67,858 ఎకరాల్లో మిరప పంట సాగులో ఉందని ఇందులో వజ్రకరూరు మండలంలో అత్యధికంగా 8,347 ఎకరాల్లో ఉరవకొండ మండలంలో 7,674 ఎకరాల్లో ఉందని ప్రత్యేకాధికారి రత్నాచారి తెలిపారు. గత ఏడాదితో పోల్చితే మిరప సాగు విస్తీర్ణం గరిష్టంగా పెరుగడంచేత వాస్తవ పరిస్థితులు తెలుసుకోవడానికి క్షేత్ర పర్యటన చేయడం జరుగుతోందని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో సహాయ ఉద్యాన సంచాలకులు బి.యం.వి.నరసింహరావు, ఉద్యాన అధికారి నెట్టికంఠయ్య, ఆర్‌బీకే సిబ్బంది పాల్గొన్నారు.


ఆర్‌బీకేలో పంటల నమోదు జాబితాను పరిశీలిస్తున్న ప్రత్యేకాధికారి రత్నాచారి

# గ్రీన్ అంబాసిడర్లకు ఇక 15వ ఫైనాన్స్ నుంచి జీతాలు

**- సర్పంచుల ఖాతాల ద్వారా చెల్లింపులు**
**- పనులు సక్రమంగా చేయండి**


ఎంపిడిఓ కార్యాలయంలో గ్రీన్ అంబాసిడర్ల సమావేశంలో హాజరైన ఎంపిపి, ఎంపిడిఓ

**అగళి, నవంబర్ 2 ప్రభాతవార్త :** గ్రీన్ అంబాసిడర్లు పనులు చేసి వారి గౌరవ వేతనం కోసం గతంలో ఎదురు చూసేవారని ఇక మీదట గ్రీన్ అంబాసిడర్లకు 15వ ఫైనాన్స్ కమిషన్ ద్వారా సర్పంచుల ఖాతాల నుంచి జీతాలు అందుతాయని, ఇకపై జీతాల సమస్యలు ఉండవు కానీ మీరు సక్రమంగా పనులు చేయాలని, వీధులను శుభ్రంగాఉంచాలని పొడి చెత్త, తడిచెత్తను వేరుచేసి సంపద నుంచి తయారీ కేంద్రాలకు తరలించాలని ఎంపిపి రేణుకా కామరాజు, ఎంపిడిఓ శ్రీనివాస రావు అన్నారు. పనులు చేయడంలో అలక్ష్యం చేస్తే ఎవరినీ ఉపేక్షించమని పనులు చేయండి, జీతాలు తీసుకోండి, పంచాయితీలను పరిశుభ్రంగా ఉంచుకోండని నాయకులు వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో మండల సర్పంచులు, ఎంపిటిసిలు గ్రీన్ అంబాసిడర్లు హాజరయ్యారు.

# పంట నమోదుపై సామాజిక తనిఖీ

**-ఏవో శేఖర్ నాయక్**


మాట్లాడుతున్న ఏఓ శేఖర్ నాయక్

**అగళి, నవంబర్ 2 ప్రభాతవార్త :** పంట నమోదుపై (ఈ క్రాప్ బుకింగ్)పై సోషియల్ ఆడిట్ నిర్వహిస్తామని ఏఓ శేఖర్‌నాయక్ తెలిపారు. గత నెల రోజులుగా రైతులు సాగు చేసిన పంటల వివరాలను నమోదు చేశారని ఈ పంట వివరాలను నమోదు చేస్తేనే ప్రభుత్వం నుంచి అందే సబ్సిడిలు రైతులకు చేరుతాయి. అందుకే ఆయా రైతు భరోసా కేంద్రాల వద్ద ఇప్పటి వరకు ఈఓలు, ఎంపిఇఓలు చేసిన ఈ క్రాప్ బుకింగ్ రైతు భరోసా కంద్రాల వద్ద డిస్‌ప్లే చేశారని, అందులో తప్పొప్పులు ఉన్నా విస్తీర్ణంలో తేడా ఉన్న సర్వే నెంబర్‌లో తేడా ఉన్న పంటల నమోదులో తేడా ఉన్నా ఆయా రైతు భరోసా కేంద్రాల ఏఈఓలకు లేదా ఏఓలకు ఫిర్యాదు చేసుకోవచ్చని, ఈ ఫిర్యాదు అనంతరం తుది జాబితాను విడుదల చేస్తామని ఏఓ శేఖర్ నాయక్ తెలిపారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అదే విధంగా నర్సాంబుధి రైతు భరోసా కేంద్రంలో ఎరువులు సిద్దంగా ఉన్నాయని ఏఓ తెలిపారు. మిగతా భరోసా కేంద్రాల్లో చెరువులకు ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు తెలిపారు. వీరి వెంట ఏఈఓలు దాక్షాయిని, దిల్షాద్, మోహన్, శివకుమార్, చంద్ర, వెంకటేష్ తదితరులు ఉన్నారు.

# ఛలో ఢిల్లీని విజయవంతం చేయండి

**గుంతకల్లు టౌన్, నవంబర్ 2 ప్రభాతవార్త**

ఈ నెల 25న ఎఐఎస్‌ఎఫ్, ఎఐవైఎఫ్ జాతీయ సమితి ఆధ్వర్యంలో తలపెట్టిన ఛలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి చిరంజీవి పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక సిపిఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అధికారంలోకి రాకముందు కేంద్ర ప్రభుత్వం దేశంలో ఖాళీగా వున్న ఉద్యోగాలను భర్తీ చేస్తామని మాట తప్పిందన్నారు. ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో జాతీయ నూతన విద్యావిధానాన్ని అమలు చేయడం బాధాకరమన్నారు. నూతన విద్యావిధానాన్ని రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్య క్రమంలో నియోజకవర్గం కార్యదర్శి వెంకట్‌నాయక్, నాయకులు వేణుగోపాల్, వినోద్‌కుమార్, చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# చిన్నూరు మార్గంలో బ్రిడ్జి నిర్మించండి

**- 30 గ్రామాల రాకపోకలు బంద్ అయినా పట్టించుకోరా..**
**- మీరు చేయకపోతే.. టీడీపీ అధికారంలోకి వచ్చాక మా ప్రభుత్వమే నిర్మిస్తుంది- చిన్నూరు బత్తలపల్లి బ్రిడ్జిని పరిశీలించిన పరిటాల శ్రీరామ్**

**ధర్మవరం క్రైం, నవంబర్ 2 ప్రభాతవార్త :** 30 గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయినా ఈ ప్రభుత్వం పట్టించుకోదా అంటూ ధర్మవరం టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్ ప్రశ్నించారు. శ్రీ సత్యసాయి జిల్లా ధర్మవరంమండలంలో చిన్నూరు బత్తలపల్లికి వెళ్లే మార్గంలో బ్రిడ్జిపై వరద నీరు ప్రవహిస్తుండటాన్ని శ్రీరామ్ పరిశీలించారు. స్థానిక టీడీపీ నాయకులు గ్రామస్తులతో బ్రిడ్జి వద్ద పరిస్థితిని పరిశీలించారు. ఈ ప్రవాహం వల్ల గత కొన్ని రోజులుగా పలు గ్రామాలకు రాకపోకలు నిలిచిపోవడమే కాకుండా, ట్రాక్టర్లు, సుమోలు, ద్విచక్ర వాహనాలు కొట్టుకుని పోతున్నాయని గ్రామస్తులు వాపోయారు. అలాగే ఒక వ్యక్తిమరణించినట్లు చెప్పారు. బ్రిడ్జి పరిస్థితిని చూసిన అనంతరం శ్రీరామ్ మాట్లాడుతూ.. ప్రస్తుతం వర్షాలు బాగా వచ్చి సంతోషపడాలో లేక ఇలాంటిపరిస్థితిచూసి బాధపడాలో తెలియని పరిస్థితి ఉందన్నారు. ఇక్కడ ఇంత ఇబ్బంది ఉన్నా నేతలు ఎందుకు స్పందించడం లేదన్నారు. వెంటనే వారు స్పందించి బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని, లేకపోతే టీడీపీ అధికారంలోకి వచ్చిన తరువాత మేమే బ్రిడ్జి నిర్మిస్తామని శ్రీరామ్ అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ కమతం కాటమయ్య, మాజీజడ్పిటిసి మేకల రామాంజినేయులు, గోసల శ్రీరాములు, చింతలపల్లి మహేష్, ఉప్పు నేసిన పల్లి విజయ్, చింతపులుసు పెద్దన్న, పోతుకుంట లక్ష్మన్న, గొట్లూరు శీనా, పరిసే సుధాకర్, శ్రీశైలం పురుషోత్తం గౌడ్, నాగూర్‌హుస్సేన్, రాంపురంశీనా, చిగిచెర్లరాఘవరెడ్డి, సాకే కుళ్లాయప్ప, చిన్నూరు భాస్కర్‌నాయుడు, మల్కాపురం అత్కెళ్లప్ప, గరుడంపల్లి ఎజ్జె చంద్రాయుడు, కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# రైతులను ఆదుకోవడంలో ప్రభుత్వం విఫలం


వినతిపత్రం అందచేస్తున్న బిజెపి నాయకులు

**గుంతకల్లు టౌన్, నవంబర్ 2 ప్రభాతవార్త :** రైతులను ఆదుకోవడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని బిజెపి ఒబిసి మోర్చా పట్టణాధ్యక్షులు వడ్డె రమేష్ అన్నారు. బుధవారం ఒబిసి మోర్చా ఆధ్వర్యంలో హంద్రీనీవా కాలువకు నీరు విడుదల చేయాలని ఎగ్జిక్యూటివ్ అధికారికి వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హంద్రీనీవా కాలువ దాదాపు 70 వేల ఎకరాలకు పైగా సాగునీరు అందిస్తుందన్నారు. రైతులు కాలువ కింద పత్తి, మెరప, వేరుశనగ, తదితర పంటలు సాగుచేసుకున్నారన్నారు. అయితే పంట చేతికి వచ్చే సమయంలో కాలువకు నీరు నిలిపివేయడంతో రైతులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం వుందని ఆయన పేర్కొన్నారు. 15 రోజులుగా నీరు బంద్ చేయడంతో రైతుల్లో తీవ్ర ఆందోళన నెలకొందన్నారు. రైతు ప్రభుత్వమని గొప్పలు చెప్పుకుంటున్న ప్రభుత్వం రైతులను నట్టేట ముంచుతోందని విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి హంద్రీనీవా కాలువకు నీరు విడుదల చేసి రైతులను ఆదుకోవాలని ఆయన కోరారు. వినతిపత్రం అందచేసిన వారిలో నాయకులు రామాంజినేయులు, పురంధర్, విజయలక్ష్మి, సూర్యప్రభాకర్, లావణ్య, తదితరులు వున్నారు.

# పుట్టపర్తిలో భూ కబ్జాలపై సిటింగ్ జడ్జితో విచారణ జరపాలి

**- మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి**


మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి

**పుట్టపర్తిటౌన్, నవంబర్ 02, ప్రభాతవార్త :** పుట్టపర్తిలో భూ కబ్జాలపై సిట్టింగ్ జడ్జిచేత విచారణజరిపించాలని మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం ఆయన మాట్లాడదుతూ, జిల్లా అయిన తరువాత పుట్టపర్తి అధికార పార్టీ నాయకులు భూబ్జాలకు పాల్పడుతూ కోట్లకు పడగలెత్తుతున్నారని విమర్శించారు. ప్రభుత్వ భూములను, అసైన్‌మెంట్ పేరుతో ఆక్రమిస్తున్నారని, తీవ్రంగా మండిపడ్డారు. తప్పుడు ఎన్‌ఓసిల ద్వారా ఇష్టారాజ్యంగా ప్రభుత్వ భూములను వైసిపి నాయకులు ఆక్రమిస్తున్నారన్నారు. అసైన్డ్ భూములు ఎవరికైనా అక్రమంగా కొనిఉంటే వాటి రిజిస్ట్రేషన్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. తాము అధికారాన్ని అడ్డుపెట్టుకొని ఏ నాడు భూ కబ్జాలకు పాల్పడలేదని, పుట్టపర్తి నుండి కోడూరు వరకు జాతీయ రహదారి అసైన్మెంట్ అధికార పార్టీనాయకుల ఒత్తిడిమేరకు మార్చాలని చూస్తున్నారని, అదే జరిగితే ప్రజల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు.

**నేడు పుట్టపర్తి నిరసన దీక్ష :** ఎన్‌టిఆర్ హెల్త్ యూనివర్సిటీ పేరును మారుస్తూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ గురువారం హనుమాన్ సర్కిల్‌లో చేపడుతున్న నిరసన దీక్షను విజయవంతం చేయాలని మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి పిలుపునిచ్చారు. నియోజకవర్గంలోని పార్టీ శ్రేణులుఅందరూ పాల్గొని విజయవంతం చేయాలనికోరారు. పార్టీ అనుబంధ కమిటీలను కూడా గురువారం ప్రకటిస్తామన్నారు.

# కల్లుగీత కార్మికులకు ప్రభుత్వం చేసింది శూన్యం -నీళ్ళ రమణా గౌడ్


నీళ్ళ రమణ గౌడ్

**పుట్టపర్తిటౌన్, నవంబర్ 02, ప్రభాతవార్త :** కల్లుగీత కార్మికులకు ఈ ప్రభుత్వం కొత్తగా చేసిందేమీ లేదని ఉమ్మడిజిల్లాల తెలుగు నాడు కల్లుగీత కార్మిక సంఘం అధ్యక్షులు నీళ్ళ రమణ గౌడ్ విమర్శించారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ, రాష్ట్ర కార్మిక సంఘం 18 డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ప్రభుత్వానికి అందజేసినట్లు తెలిపారు. కార్మికుల వ్యతిరేకతను దృష్టిలో ఉంచుకొని మూడు డిమాండ్లను అంగీకరిస్తూ జీవో విడుదల చేయడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇందులో కల్లుగీత కార్మికులు కిస్తీలు(పన్నులు) చెల్లించాల్సిన అవసరం లేదని ప్రకటించారన్నారు. గత టిడిపి హయాంలోనే ఈ కిస్తీలను అప్పటి ప్రభుత్వం రద్దు చేసిందని గుర్తు చేస్తూ ప్రత్యేకంగా ఈ ప్రభుత్వం చేసిందేమీ లేదన్నారు. అప్పటి ప్రభుత్వం కల్లుగీత కార్పోరేషన్ ఏర్పాటు చేస్తే వైసిపి ప్రభుత్వం దానిని రద్దు చేసిందని, 105 కోట్లు టిడిపి ప్రభుత్వం నిధులను విడుదల చేసిందని, 50 యేళ్ళు నిండిన కార్మికులకు పింఛన్ సౌకర్యం కల్పించిదని, ఆదరణ పథకం ద్వాఆర 75 వేల కుటుంబాలకు రూ.10వేల చొప్పున నగదు పంపిణీ చేసిందని, గీత కార్మిక సంక్షేమ పథకాన్ని ప్రస్తుత ప్రభుత్వం రద్దు చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. చెట్టుపై నుండి పడి మృతి చెందిన కార్మికులకు ఎలాంటి పరిహారం అందడం లేదన్నారు. ఉపాధి హామీ పథకం ద్వారా ఈత చెట్ల పెంపకం ప్రతిపాదన అటకెక్కించారన్నారు. తమ సంఘం చేసిన 18 డిమాండ్లను వెంటనే నెరవేర్చాలని లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేస్తామనిహెచ్చరించారు.

# ఆన్‌లైన్ జెమ్ పోర్టల్ ద్వారా పట్టుచీరల అమ్మకాలకు సువర్ణవకాశం

**పుట్టపర్తిరూరల్, నవంబర్ 02, ప్రభాతవార్త :** "వన్ డిస్ట్రిక్ వన్ ప్రొడక్ట్' అంశం క్రింద చేనేత రంగంలో 'ధర్మవరం పట్టుచీర'ను ప్రభుత్వంచే ఎంపిక చేయబడిందని ఆసక్తి గల విక్రయదారులు ఆన్‌లైన్ నందు జెమ్ పోర్టల్ ద్వారా తమ పట్టుచీరలను అమ్మకాలు చేసుకునే సువర్ణ అవకాశం కల్పించినట్లు జిల్లా చేనేత మరియు జౌళి శాఖ అధికారి జె.రమేష్ ఒక ప్రకటనలో తెలియజేశారు. కావున జిఎస్‌టి రిజిస్ట్రేషన్, పాన్‌కార్డు, ఉద్యోగ ఆధార్ (ఎంఎస్‌ఎంఇ సర్టిఫికెట్) కలిగి జిఇఎం పోర్టల్ నందు అమ్మకాలు చేయు ఆసక్తి కలిగిన పట్టుచీరల తయారీ దారులు పుట్టపర్తి వెస్ట్ గేట్ వద్ద దీనజనోద్దరణ కాంప్లెక్స్ రూం నెంబర్ 10లో గల జిల్లా చేనేత, జౌళిశాఖ అధికారి కార్యాలయం నందు సంప్రాదించడం కానీ, లేదా పోస్టు ద్వారా కానీ తమ దరఖాస్తులను పంపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

07ATP02_07ATP02.qxd 02-11-2022 PM 10:39 Page 1



## ఇంటి నిర్మాణం పనులు వేగవంతం చేయండి



జగనన్న కాలనిలో పర్యటిస్తున్న జిల్లాకలెక్టర్ నాగలక్ష్మి

**బుక్కరాయసముద్రం నవంబర్ 2 ప్రభాతవార్త**

జగనన్న కాలనిల్లో చేపట్టిన ఇండ్ల నిర్మాణం పనులు వేగవంతం చేయాలని జిల్లాకలెక్టర్ నాగలక్ష్మి సంబందిత అధికారులను ఆదేసించింది. బుదవారం బుక్కరాయసముద్రం మండలం భద్రంపల్లి గ్రామంలోని జగన్న లే ఔట్‌ను పరిశీలించారు. కాలనిలో పర్యటించా రు. ఇండ్ల నిర్మాణంపనులు వెంటనే పూర్తిచేసి కాలనిలో మౌళిక వసతులు విద్యుత్, తాగునీరు, రోడ్లు పనులను వెంటనే పూర్తిచేయాలని ఆదేశిం చారు. ఈ కార్యక్రమంలో వారి వెంట అనంతపురం ఆర్డీఓ మధుసూదన్, డి.ఎల్.డి.ఓ ఓబుళమ్మ, ఎంపిడిఓ తేజోత్స్న, హౌసింగ్ డిఇ శ్రీమన్నారాయణ, హౌసింగ్ ఎఇ రాజశేఖర్‌రెడ్డి, సచివాలయం సిబ్బంది తదితిరులు పాల్గొన్నారు.

## కమిషనర్‌ను కలిసిన సిటీ ప్లానర్ కె.సువర్ణ



కమిషనర్‌కు పుష్పగుచ్చాలు అందజేస్తున్న సిటీ ప్లానర్ కె.సువర్ణ

**అనంతపురం, నవంబర్ 2 ప్రభాతవార్త**

అనంతపురం నగర పాలక సంస్థ అసిస్టెంట్ సిటీ ప్లానర్ కె.సువర్ణ విధులలో చేరిక నగర పాలక సంస్థ అసిస్టెంట్ సిటీ ప్లానర్‌గా నియమితులైన కె.సువర్ణ బుధవారం విధులలో చేరారు. నగర పాలక సంస్థ కమిషనర్‌ని మర్యాద పూర్వకంగా కలిసి జాయినింగ్ రిపోర్టు అందజేశారు.

## ఆర్ట్స్ కళాశాలలో ప్రారంభమైన ట్రైనింగ్ ఆఫ్ ట్రైనర్స్




మాట్లాడుతున్న కళాశాల ప్రిన్సిపాల్

**అనంతపురం న్యూటౌన్, నవంబర్ 2 ప్రభాతవార్త**

అనంతపురం ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలలో నాలుగవ (రాయలసీమ) జోన్‌లోని ప్రభుత్వ కళాశాలల లెక్చరర్ల కోసం ఐదు రోజుల ట్రైనింగ్ ఆఫ్ ట్రైనర్స్ అనే కార్యక్రమంలోభాగంగా రెండు నైపుణ్యాభివృద్ధి కోర్సులలో శిక్షణా కార్యక్రమం బుధవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి విద్యా కమిషనర్ పోలా భాస్కర్ ఆన్‌లైన్ ద్వారా రాష్ట్రంలోమూడు ప్రదేశాలలో ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా అధ్యాపకులందరికీ వ్యాయామం, యోగా, ప్రాణాయామంలపై శిక్షణ అందించారు. అనంతరం వేర్వేరుగా మాస్టర్ ట్రైనర్లతో శిక్షణ ఇచ్చారు. కళాశాల ప్రిన్సిపాల్ డా.పిసిఆర్ దివాకర్‌రెడ్డి మాట్లాడుతూ.. ఇవి రెసిడెన్షియల్ శిక్షణలని, మాస్టర్ ట్రైనర్లు, ట్రైనీలకు అన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డా.బి.చంద్రశేఖర్‌రెడ్డి, సాంఖ్యక శాస్త్ర అధ్యాపకులు, అహ్మద్ ఆంగ్ల అధ్యాపకులు సమన్వయ కర్తలుగా వ్యవహరిస్తున్నారు. విద్యార్థులకు ఉపాధి నైపుణ్యాలపై శిక్షణ ఇచ్చేందుకు ఈ శిక్షణ కార్యక్రమాలు లెక్చరర్లకు ఎంతగానో ఉపయోగపడుతాయన్నారు.

## అదనపు గదులు నిర్మాణానికి సాయం అందించండి

### - ఎంపిని కోరిన బెస్త సేవా సంఘం నాయకులు



ఎంపికి అర్జీని అందజేస్తున్న బెస్త సేవా సంఘం నేతలు

**అనంతపురం, నవంబర్ 2 ప్రభాతవార్త బ్యూరో**

గంగపుత్ర కమిటీ హాల్‌కు అదనపు గదులు, ప్రహారీ గోడకు సాయం అందించండని ఎంపి తలారి రంగయ్యను బెస్త సేవా సంఘం నాయకులు కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నగరంలోని ఆదర్శనగర్‌లో నిర్మించిన గంగపుత్ర కమ్యునిటీ హాల్‌కు అదనంగా పెళ్లికూతురు, పెళ్లికొడుకు గదుల నిర్మాణం కొరకు, ప్రహారీగోడ నిర్మాణం కొరకు, ఎంపినిధుల నుంచి రూ.10లక్షలు ఇవ్వాలని కోరుతూ అర్జిని సమర్పించారు. దీనికి ఎంపి స్పందస్తూ వెంటనే మంజూరు చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా బెస్త సేవా సంఘం నాయకులు, ఎంపి తలారిరంగయ్యని అభినందిస్తూ కృతజ్ఞతపూర్వకంగా శాలువా కప్పి సన్మానించడమైంది. ఎంపి నిధులు ఇచ్చి అదనపు గదులు నిర్మించడం వల్ల ఎంతో మంది నిరుపేదలు, తక్కువ ఖర్చుతో పెళ్లిళ్ల నిర్వహణ చేసుకోవచ్చని, శాశ్వతంగా ఎంపి పేరు చరిత్రలో నిలబడి పోతుందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బెస్త సేవా సంఘం జిల్లా అధ్యక్షులు, బెస్త కార్పోరేషన్‌రాష్ట్ర అధ్యక్షులు కెవి.రమణ, ప్రధాన కార్యదర్శి బి.భాస్కర్, కోశాధికారి నాగేంద్రకుమార్, రాష్ట్ర అధ్యక్షులు అశ్వర్థనారాయణ, జిల్లా కార్యవర్గ సభ్యులు గంగన్న, బాలన్న, రాజేశ్వరి, పామిడి శ్రీనివాసులు, రామకృష్ణ, చెరుకు శ్రీనివాసులు, గంగాధర, కొండ, అనీష్ పాల్గొన్నారు.

## విద్యుత్ అధికారులపై చర్యలు తీసుకోవాలి

### -బిసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు చంద్రాచర్ల వాల్మీకి హరి

**అనంతపురం కలెక్టరేట్, నవంబర్ 2 ప్రభాతవార్త**



చంద్రాచర్ల వాల్మీకి హరి

బొమ్మనహాళ్ మండలం దర్గా హొన్నూరు గ్రామంలో విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం వల్ల నలుగురు కూలీలు మృతి చెందడం బాధాకరం. తక్షణమే సంబంధిత విద్యుత్ అధికారులపై విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని బిసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు న్యాయవాది చంద్రాచర్ల వాల్మీకి హరి డిమాండ్ చేశారు. మొన్న జరిగిన గుటుకూరు సంఘటన మరువక ముందే మరో విద్యుత్ లైన్ తెగిపడడం తీవ్ర ఆందోళన కలిగిస్తోందన్నారు. తక్షణమే వ్యవసాయ కూలీల కుటుంబాలకు ప్రభుత్వం 50 లక్షలు ప్రకటించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో జిల్లాలోని అన్ని విద్యుత్ కార్యాలయాలను ముట్టడిస్తామని వాల్మీకి హరి హెచ్చరించారు.

## నేడు సున్నంపల్లిలో గడపగడపకు మనప్రభుత్వం

**ఓబుళదేవరచెరువు, నవంబర్ 2, ప్రభాతవార్త**

మండలంలోని సున్నంపల్లి గ్రామ సచివాలయ పరిధిలోని చౌడేపల్లి, రామయ్యపేట, మహమ్మదాబాద్ క్రాసింగ్‌లో గ్రామలలో నేడు(గురువారం) నిర్వహించే గడపగపడకు మనప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి పాల్గొనున్నట్లు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ ప్రతినిధితో పాటు ఎంపిడిఓ పోలప్ప.లు బుధవారం వేర్వేరు ప్రకటనలలో తెలియచేశారు. ఎమ్మెల్యే ప్రతి గడపను సందర్శించి ప్రభుత్వ సంక్షేమ పథకాలు, ఇతర ప్రభుత్వ అందచేసే ప్రభుత్వ పరమైన సేవలపై ప్రజలతో మమేకమవుతున్నట్లు వారు తెలిపారు. కావున ఈ కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు.

## పట్టుబడిన మద్యం ధ్వంసం



మద్యంను ధ్వంసం చేస్తున్న ఇన్ఫోర్మెంట్ ఇన్స్‌పెక్టర్ జయనాథ్‌రెడ్డి, ఎస్సై వరలక్ష్మీ

**నల్లచెరువు, నవంబర్ 2, ప్రభాతవార్త**

మండలంలోని పోలీస్ స్టేషన్ పరిధిలో గతంలో పట్టుబడిన కర్ణాటక మద్యం, నాటుసారాపై డిస్ట్రిక్ ప్రత్యేక అధికారి మరియు ఇనో ఫ్ర్స్‌మెంట్ సూపరింటెండ్ వారి ఆదేశాల మేరకు వివిధ కేసులలో పట్టుబడిన 7కేసులలోని ఆంధ్రప్రదేశ్ మద్యం 35, కర్ణాటక మద్యం 24, నాటుసారాను ఇన్‌ఫోర్స్‌మెంట్ ఇన్స్‌పెక్టర్ జయనాథ్‌రెడ్డి, నల్లచెరువు ఎస్సై వరలక్ష్మీ, సిబ్బంది, తనకల్లు సెబ్ పోలీసులు సంయుక్తంగా దొరికిన మద్యం డిపిఎల్ 53.14 లీటర్లు, కర్టాటక మద్యం 284.23 లీటర్లు, నాటుసారా 192 లీటర్లు దొరికిన ఈ మొత్తం మధ్యాహ్నం జేసిబితో తొక్కించి, నాటుసారాను పారబోసి ధ్వంసం చేశారు.

## పట్నం ఎస్ఐగా శరత్‌చంద్ర



ఎస్ఐ శరత్‌చంద్ర

**ముదిగుబ్బ, నవంబర్ 2 ప్రభాతవార్త**

పట్నం పోలీసుస్టేషన్ నూతన ఎస్ఐగా శరత్‌చంద్ర బుధవారం బాధ్యతలు స్వీకరించారు. మండల పరిధిలోని పట్నం పోలీసుస్టేషన్‌లో గతంలో పనిచేసిన సాగర్ శింగనమలకు బదిలీ కావడంతో శ్రీసత్యసాయి జిల్లా విఆర్‌లో వున్న శరత్‌చంద్ర ఇక్కడికి బదిలీపై వచ్చినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్బంగా ఎస్ఐ శరత్‌చంద్ర మాట్లాడుతూ పట్నం పోలీసుస్టేషన్ పరిధిలోని సమస్యాత్మకమైన గ్రామాల్లో ప్రత్యేక పోలీసు పికెటింగ్ ఏర్పాటు చేసి గ్రామాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శాంతిభద్రతలను కాపాడుతానన్నారు. అంతేకాకుండా గ్రామీణ ప్రాంతాల్లో మట్కా, గ్యాంబ్లింగ్, కోడిపందేలు వంటి వాటిపై ప్రత్యేక నిఘా వుంచి ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. ప్రజలకు సమస్యలు ఏమైనా వుంటే అర్జీల రూపంలో అందిస్తే వెంటనే స్పందించి చర్యలు తీసుకుంటామని తెలిపారు. అంతేకాకుండా పచ్చని పల్లెటూర్లలో ఎక్కడా శాంతిభద్రతలకు భంగం వాటిల్లకుండా ఆయా గ్రామాల ప్రజలకు బాధ్యత వుండాలన్నారు. గ్రామాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా యువత ఆలోచించాలన్నారు. ప్రస్తుతం ప్రతి ఇంటికి ఒక విద్యావంతుడు వున్నాడని తమ కుటుంబాలను సక్రమైన దారిలో నడిపించేదుకు ఆ యువత అవగాహన కల్పించుకుని ముందుకు సాగాలన్నారు. ఎవరికైనా ఆపద కలిగితే అనుక్షణం పోలీసులు అందుబాటులో వుంటారని ఆయన తెలిపారు.

## తహశీల్దార్‌ను కలిసిన మండల కన్వీనర్



తహశీల్దార్‌ను కలిసిన మండల కన్వీనర్ సూరిరెడ్డి

**అమడగూరు, నవంబర్ 2 ప్రభాతవార్త**

వైసిపి మండల కన్వీనర్ సూరిరెడ్డి బుధవారం తహశీల్దార్ రెడ్డిశేఖర్, ఎంపిడిఓ షేక్‌నసీమాను కలిశారు. వైసిపి మండల కన్వీనర్‌గా బాధ్యతలు చేపట్టిన తరువాత సూరిరెడ్డి మర్యాదపూర్వకంగా తహశీల్దార్, ఎంపిడిఒలను కలిసి మిఠాయిలు అందచేశారు. అనంతరం కన్వీనర్‌కు అధికారులు అభినందనలు తెలిపారు. మండలంలోని ప్రజలందరికి పార్టీలకు అతీతంగా అందుబాటులో వుండాలని వారు కన్వీనర్‌కు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎఒ భాగ్యలక్ష్మి, సర్పంచులు షబ్బీర్, ఎస్.శ్రీధర్‌రెడ్డి, సురేందర్‌రెడ్డి, శంకర్, ఆదినారాయణ, లక్ష్మిదేవమ్మ, ప్రకాష్‌రెడ్డి, లక్ష్మీనరసమ్మ, సునీత, ఎంపిటిసి పెద్దప్పయ్య, కో ఆప్షన్ సభ్యులు ఖాజాపీర్, డీలర్ల సంఘం అధ్యక్షులు కొండారెడ్డి, డీలర్ అమర్‌నాథ్‌రెడ్డి, యువజన నాయకులు మధురెడ్డి, జిరాక్స్ బాబు, గోపి, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## నేడు రైతులకు సన్మానం



భూమిరెడ్డి రాఘవరెడ్డి

**పుట్లూరు, నవంబర్ 2 ప్రభాతవార్త**

భూమిరెడ్డి గారి భూమిరెడ్డి 3వ వర్థంతిని పురస్కరించుకుని భూమిరెడ్డి ఫార్మర్స్ డెవలప్‌మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో గురువారం ఉత్తమ రైతులకు స్థానిక ఆదర్శ పాఠశాలలో సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఎంపిపి రాఘవరెడ్డి తెలిపారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయరంగంలో మెళకువలు పాటించి అధిక దిగుబడులు సాధించిన రైతులకు భూమిరెడ్డి ఫార్మర్స్ డెవలప్‌మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమాన్ని గత మూడు సంవత్సరాలుగా నిర్వహిస్తున్నామన్నారు. ఈ ఏడాది కూడా ఉత్తమ రైతులకు సన్మాన కార్య క్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమానికి శింగనమల ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి, అనంతపురం పార్లమెంట్‌సభ్యులు తలారి రంగయ్య ముఖ్య అతిథులుగా హాజరవుతారన్నారు. కావునా మండల ప్రజలు, ప్రజా ప్రతినిధులు, రైతులు ఈ కార్యక్రమానికి హాజరు కావాలని ఆయన కోరారు.

## ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

**యల్లనూరు, నవంబర్ 2 ప్రభాతవార్త**

ప్రతి ఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ డెమో భారతి పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రంలోని కస్తూరిబా గురుకుల పాఠశాలలో లింగ వివక్షత నిర్మూలనపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. లింగ నిర్ధారణ నిరోధక చట్టం గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పిల్లలు తరుచూ చేతులు శుభ్రం చేసుకోవాలని మన పరిసరాలు పరిశుభ్రంగా వుంచుకోవాలని అప్పుడే మనం ఆరోగ్యంగా వుంటామన్నారు. ప్రస్తుతం సీజనల్ వ్యాధులు మలేరియా, చికెన్‌గున్యా, డెంగ్యూ వ్యాధుల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి డెమో త్యాగరాజు, డాక్టర్ లోకేష్‌కుమార్, సిహెచ్ఒ మధుకుమార్, హెల్త్ సూపర్‌వైజర్ తిరుపాలయ్య, ఏఎన్ఎం శ్రీదేవి, సిబ్బంది పాల్గొన్నారు.

## ఓటరు నమోదు చేసుకున్న జె.సి



ఓటు నమోదు పత్రాన్ని తహశీల్దార్‌కు అందచేస్తున్న జె.సి

**తాడిపత్రి రూరల్, నవంబర్ 2 ప్రభాతవార్త**

పశ్చిమ రాయలసీమ గ్రాడ్యుయేట్ ఎన్నికల సందర్బంగా మున్సిపల్‌చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డి బుధవారం తహశీల్దార్ కార్యాలయంలో ఓటరు నమోదు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఓటు నమోదు పత్రాన్ని తహశీల్దార్ మునివేలుకు అందచేశారు. విద్యావంతులు తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేసుకోవాలని ఆయన కోరారు. తెలుగుదేశం అభ్యర్థి రాంగోపాల్‌రెడ్డిని గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## ఉచిత బియ్యం పంపిణీ చేయాలి

**పుట్లూరు, నవంబర్ 2 ప్రభాతవార్త**



మాట్లాడుతున్న బిజెపి నాయకులు

ప్రధానమంత్రి నరేంద్రమోడి గరీబ్ కళ్యాణ యోజన కింద అందచేస్తున్న ఉచిత బియ్యాన్ని రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేయాలని బిజెపి మండల శాఖ డిమాండ్ చేసింది. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ కరోనా విపత్తు కాలంలో పేద ప్రజలు పస్తులు వుండకూడదనే ఉద్దేశ్యంతో ప్రధాని నరేంద్రమోడి నిర్ణయం తీసుకుని కొన్ని నెలలుగా ఉచత బియ్యం అందచేయడం జరుగుతోందన్నారు. చౌక దుకాణాల ద్వారా పేద ప్రజలకు కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న ఉచిత బియ్యం పంపిణీ చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం జాప్యం చేస్తోందన్నారు. అదేవిధంగా రవాణా ఖర్చులు భరించలేక పేదలకు పంపిణీ చేయాల్సిన ఉచిత బియ్యాన్ని నిలుపుదల చేయడం వైసిపి ప్రభుత్వానికి తగునా అని వారు ప్రశ్నించారు. కావునా ప్రభుత్వం రేషన్‌కార్డు వున్న ప్రతి కుటుంబానికి ఉచిత బియ్యాన్ని వెంటనే పంపిణీ చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు కుంద శ్రీనివాసులరెడ్డి, ఒబిసి మోర్చా మండల అధ్యక్షులు రాగేని రామాంజియాదవ్, ఉపాధ్యక్షులు తిరునగరి ఆంజనేయస్వామి, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## 10న ఆలూరుకోనలో వేలం పాట

**తాడిపత్రిరూరల్, నవంబర్ 2 ప్రభాతవార్త**



శ్రీఆలూరుకోన రంగనాథస్వామి

మండలంలోని ఆలూరుకోనలో తలనీలాలు, పార్కింగ్, కళ్యాణమండపం, వసతిగదులు, సత్రములు, గెస్ట్‌హౌస్ లీజు, హోటల్ నిర్వహణ, టెంకాయలు, కిరాణం, కూల్‌డ్రింక్స్, ఫోటోలు, బొమ్మల అంగడి నిర్వహణకు సంబంధించి ఈ నెల 10వతేదీ గురువారం ఉదయం 11 గంటలకు కోనలోని ఆలయం ఆవరణలో వేలం పాట నిర్వహించనున్నట్లు ఆలయ ఇఒ నరసయ్య తెలియచేశారు. ఇందులో భాగంగా భక్తులు స్వామివారికి సమర్పించే తలనీలాలు ప్రోగు చేసుకునేందుకు ఈ ఏడాది డిసెంబర్ 1 నుండి 2023 నవంబర్ 30 వరకు భక్తులు స్వామివారికి సమర్పించే తలనీలాలు ప్రోగు చేసుకునేందుకు 50 వేల రూపాయల డిపాజిట్ చెల్లించి వేలంలో పాల్గొనాలన్నారు. అదేవిధంగా పార్కింగ్ రుసుము వసూలుకు సంబంధించి ఏడాది డిసెంబర్ 1 నుండి 2023 నవంబర్ 30 వరకు 10 వేల రూపాయల డిపాజిట్ చెల్లించి పాల్గొనాలన్నారు. కళ్యాణమండపం, వసతిగదులు, సత్రములు, గెస్ట్‌హౌస్ లీజుకు సంబంధించి ఏడాది డిసెంబర్ 1 నుండి 2023 నవంబర్ 30 వరకు 20 వేల రూపాయలు డిపాజిట్ చెల్లించి పాల్గొనాలన్నారు. అదేవిధంగా హోటల్ నిర్వహణకు సంబంధించి ఏడాది డిసెంబర్ 1 నుండి 2023 నవంబర్ 30 వరకు 10 వేల రూపాయల డిపాజిట్ చెల్లించి వేలంలో పాల్గొనాలన్నారు. టెంకాయలు, కిరాణం, కూల్‌డ్రింక్స్ నిర్వహణకు సంబంధించి ఈ ఏడాది డిసెంబర్ 1 నుండి 2023 నవంబర్ 30 వరకు 10 వేల రూపాయల డిపాజిట్ చెల్లించి వేలంలో పాల్గొనాలన్నారు. ఫోటోలు, బొమ్మల అంగడి నిర్వహణకు సంబంధించి ఈ ఏడాది డిసెంబర్ 1 నుండి 2023 నవంబర్ 30 వరకు 10 వేల రూపాయల డిపాజిట్ చెల్లించి వేలంలో పాల్గొనాలని ఇఒ తెలియచేశారు.

## గ్రామాల్లోని ప్రతి నివాసనికి జగనన్న శాశ్వత భూ హక్కు పత్రం అందిస్తాం....

### - జిల్లా పంచాయితీ అధికారి ప్రభాకరరావు.





సమావేశానికి హాజరైయిన కార్యదర్శులు. సమావేశంలో మాట్లాడుతున్న డిపిఒ ప్రభాకరరావు. →

**అనంతపురం రూరల్, నవంబర్ 02 ప్రభాతవార్త:**

అనంత జిల్లాలో గల గ్రామాల్లోని ప్రతి నివాసనికి జగనన్న శాశ్వత భూ హక్కు పత్రం అందజేయడం జరుగుతుందని జిల్లా పంచాయితీ అధికారి ప్రభాకర రావు తెలిపారు. బుధవారం అనంత రూరల్ మండలం రుద్రంపేట గ్రామ పంచాయితీలో డిపిఒ ఆధ్వర్యంలో అనంత డివిజన్‌లోని పంచాయితీ కార్యదర్శులు, విస్తరణ అధికారులకు జగనన్న శాశ్వత భూ హక్కు, భూ రక్షా పథకంపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డిపిఒ ప్రభాకర రావు మాట్లాడుతూ అనంత జిల్లాలో గల ప్రతి గ్రామాల్లోని నివాసలను పంచాయితీ కార్యదర్శులు సర్వే నిర్వహించి వాటికి జగనన్న శాశ్వత భూ హక్కు పత్రం అందజేయడం జరుగుతుందన్నారు. ఇలాంటి పథకం దేశంలో ఎక్కడ లేదని ఈ అవకాశంను ఇంటి నివాస యజమానులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలోరెవిన్యూ డివిజనల్ అధికారి మధుసూధన్, డిప్యూటీ ఇన్స్‌క్టర్ ఆఫ్ సర్వే అండ్ ల్యాండ్ రికార్డు కోలా వెంకట చెన్నయ్య, డిఎల్‌పిఒ అలీవేలమ్మ, పంచాయితీ కార్యదర్శులు నరసింహరెడ్డి, అశోక్‌బాబు, ముత్యాలరెడ్డి, మహేశ్వరరెడ్డి, రామకృష్ణ, రమాదేవి, సర్దార్ వలి, నరసింహరెడ్డి, మల్లికార్జునరెడ్డి, ప్రేమ్‌కుమార్, లక్ష్మినారాయణ, 12 మండలాల పంచాయితీ కార్యదర్శులు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

## దంతలపల్లిలో మెడికల్ క్యాంప్

**యల్లనూరు, నవంబర్ 2 ప్రభాతవార్త**

మండలంలోని దంతలపల్లిలో బుధవారం మెడికల్‌క్యాంప్ నిర్వహించారు. ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమంలో భాగంగా మెడికల్ క్యాంపు నిర్వహించినట్లు తిమ్మంపల్లి ప్రాథమిక ఆరోగ్యకేంద్రం డాక్టర్ కీర్తన తెలిపారు. ఇందులో భాగంగా మొత్తం 41 మందికి వైద్యపరీక్షలు నిర్వహించారు. నడవలేని స్థితిలో మంచానికే పరిమితమైన ఇద్దరు వ్యాధిగ్రస్తుల ఇంటికి వెళ్లి వైద్యపరీక్షలు నిర్వహించి మందులు అందచేశారు. అంగన్‌వాడి కేంద్రాన్ని కూడా సందర్శించారు. ఈ కార యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ రాము, హెల్త్ అసిస్టెంట్ భాస్కర్, ఏఎన్ఎం జయలక్ష్మి, ఆశాకార్యకర్త నాగలక్ష్మి, దిలీప్, రవికుమార్, గంగయ్య, తదితరులు పాల్గొన్నారు.

## సిఎం రిలీఫ్‌ఫండ్ చెక్కులు అందజేత



చెక్కు అందచేస్తున్న హర్షవర్ధన్‌రెడ్డి

**తాడిపత్రిరూరల్, నవంబర్ 2 ప్రభాతవార్త**

అనారోగ్యం బారినపడి వివిధ ప్రైవేటు ఆసుపత్రుల్లో వైద్యచికిత్సలు చేయించుకున్న తాడిపత్రి మండలంలోని గన్నెవారిపల్లికాలనీకి చెందిన నలుగురికి మంజూరైన సిఎం రిలీఫ్‌ఫండ్ చెక్కులను యువనాయకులు కేతిరెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి అందచేశారు. ఇందులో భాగంగా ఆయా బాధితులకు మంజూరైన 3.52 లక్షల రూపాయల సిఎం రిలీఫ్‌ఫండ్ చెక్కులను ఆయన వారి ఇళ్ల వద్దకు వెళ్లి అందచేశారు. ఆయన వెంట పలువురు వైసిపి నాయకులు, కార్యకర్తలు వున్నారు.

## ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోండి

**తాడిపత్రిరూరల్, నవంబర్ 2 ప్రభాతవార్త**



వృద్ధునితో మాట్లాడుతున్న కేతిరెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి

ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను సద్వి నియోగం చేసుకోవాలని యువ నాయకుడు కేతిరెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని ఆలూరు గ్రామంలో బుధవారం జరిగిన జనచైతన్యయాత్రలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్బంగా ఆయన గ్రామంలో ఇంటింటికి వెళ్లి అందరిని పలుకరిస్తూ సమస్యలు అడిగి తెలుసు కున్నారు. అదేవిధంగా సంక్షేమ పథకాలు అందుతున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. లబ్ధిదారులకు ఆయన ప్రభుత్వ నుండి అందుతున్న పథకాల గురించి వివరించారు. అర్హత వుండి పథకాలు అందని వారు ఎవరైనా వుంటే సచివాలయాల్లో దరఖాస్తు చేసుకుంటే వారికి తప్పకుండా పథకం వర్తించేలా చూస్తామని ఆయన గ్రామస్తులకు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ఆలూరు వైకాపా నాయకులు రాజగోపాల్‌రెడ్డి, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మాదిగల చైతన్యసదస్సు కరపత్రాలు విడుదల




కార్యక్రమంలో పాల్గొన్న ఎంఆర్‌పిఎస్ నాయకులు

**తాడిపత్రిఅర్బన్, నవంబర్ 2 ప్రభాతవార్త**

ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు దాసరి సువర్ణరాజన్న ఆదేశాల మేరకు అనంతపురం జిల్లా కార్యదర్శి గజ్జల రవికుమార్ అధ్యక్షతన నూతన కమిటీతో జరగబోయే మాదిగల చైతన్య సదస్సు కరపత్రాలను బుధవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గం ఇన్‌చార్జ్ సుంకర నాగేంద్ర మాట్లాడుతూ రాజు మాపై పెట్టిన నమ్మకాన్ని సక్రమంగా నిర్వహిస్తామన్నారు. తాడిపత్రి ప్రధాన కార్యదర్శి నీరుగూటి మద్దిలేటి మాట్లాడుతూ రాజు చేసే ఉద్యమాలు నచ్చి మాపై పెట్టిన బాధ్యతలను సక్రమంగా నెరవేరుస్తామని వారు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో తాడిపత్రి నియోజకవర్గంయూత్ అధ్యక్షులు బుడిడి శశికుమార్, మున్సిపల్‌యూనియన్ నాయకులు చంద్రశేఖర్, తాడిపత్రి నియోజకవర్గం వర్కింగ్ ప్రెసిడెంట్ బండి మహేష్, పెద్దపప్పూరు మండల అధ్యక్షులు చిన్న, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ నాగరాజు, మండల ప్రధాన కార్యదర్శి వెంకటేష్, యాడికి మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం.మహేంద్ర, మండల కార్యదర్శులు పుల్లయ్య, సతీష్, నరేష్, మహేష్, హేమంత్, రాజు, వంశీ, సూరి, తదితరులు పాల్గొన్నారు.

## కుటుంబ కలహాలతో వ్యక్తి ఆత్మహత్య

**తాడిపత్రిఅర్బన్, నవంబర్ 2 ప్రభాతవార్త**



మృతి చెందిన గోపిచంద్

పట్టణంలోని సిపిఐ కాలనీలో నివాసం వుంటున్న గోపిచంద్ (28) అనే వ్యక్తి కుటుంబ కలహాలతో మనస్థాపానికి గురై ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. వివరాలు ఇలా వున్నాయి. గోపిచంద్ పట్టణ సమీపంలోని కడప రోడ్డులో వున్న అర్జాస్ స్టీల్ ప్లాంట్‌లో ఉద్యోగిగా పనిచేస్తున్నాడు. గోపిచంద్‌ది స్వగ్రామం ఆర్ఎస్ కొండాపురం మండలం కాగా ఉద్యోగ రీత్యా తాడిపత్రిలో నివాసం వుంటున్నారు. అప్పులబాధతాళలేక ఆత్మహత్యకు పాల్పడినట్లు సమా చారం. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పోలీసులు ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

## రేషన్‌బియ్యం స్వాధీనం

**పుట్లూరు, నవంబర్ 2 ప్రభాతవార్త**

మండంలోని ఎస్.గూడూరు సమీపంలో సిఐ వేణుగోపాల్, ఎస్ఐ గురుప్రసాద్‌రెడ్డిలు వాహనాల తనిఖీ చేస్తుండగా యల్లనూరు మండల కేంద్రానికి చెందిన లక్ష్మన్న అనే వ్యక్తి బొలెరో వాహనంలో రేషన్ బియ్యాన్ని తరలిస్తుండడంతో అతన్ని అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

## ఈ క్రాప్‌బుకింగ్‌కు గడువు పొడిగింపు

**పుట్లూరు, నవంబర్ 2 ప్రభాతవార్త**

ఈ క్రాప్‌బుకింగ్‌కు గడువు పొడిగించినట్లు మండల వ్యవసాయాధికారి కాత్యాయిని తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈకెవైసి చేసిన రైతుల జాబితా సోషల్ ఆడిట్ కోసం ప్రతి ఒక్క ఆర్‌బికె సెంటర్లలో ఉంచడం జరిగిందన్నారు. ఆర్‌బికెల్లో ఈ గ్రామ సభలు నిర్వహించడం జరిగిందన్నారు. ప్రచురించిన జాబితాలో ఎవరికైనా తప్పుగా క్రాప్ బుకింగ్ అయి వుంటే అటువంటి రైతులు అందరూ తమ గ్రామ ఆర్‌బికె సెంటర్‌కు వెళ్లి అర్జీ అందచేయాలన్నారు. తిరిగి వాటిని సరిచేసి రైతులకు న్యాయం చేయాలని ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి నవంబర్ 3వతేదీ వరకు గడువు వుంటుందన్నారు. కావునా ప్రతి ఒక్కరు పైన చెప్పిన విధంగా ఆర్‌బికెకు వెళ్లి తమ పేర్లు సోషల్ ఆడిట్ లిస్టులో సరిచూసుకుని ఏమైనా వ్యత్యాసం వుంటే ఆర్‌బికె అసిస్టెంట్‌కు తెలపాలని ఆమె తెలియచేశారు.

### నేడు నియోజకవర్గ వ్యాప్తంగా

## 5 గంటలు విద్యుత్ అంతరాయం

**మడకశిర, నవంబర్ 2, ప్రభాతవార్త**

మడకశిర నియోజకవర్గంలో నేడు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ అంతరాయం ఉంటుందని విద్యుత్ శాఖ అధికారులు తెలియజేశారు. 132 కెవి జమ్మలబండ - హిందూపురం లైను అత్యవసర మరమ్మత్తు కారణంగా మడకశిర తాలుకాలోని అగళి, గుడిబండ, అమరాపురం, రొళ్ల మరియు మడకశిరలలో వ్యవసాయ విద్యుత్ వినియోగదారులకు అంతరాయం ఉండును. గృహ అవసరాల కొరకు సింగల్ ఫేస్ మాత్రమే ఉండునని, ఈ విషయాన్ని వినియోగదారులు గమనించాల్సిందిగా విద్యుత్ అధికారులు తెలియజేశారు.

